# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 04, సెప్టెంబర్ 2023 16 పేజీలు




2వ పేజీలో...

## తుమ్మలతో సిఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క

**కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన భట్టి**

**కార్యకర్తల మనోభీష్టం మేరకే నిర్ణయం : తుమ్మల**

దమ్మపేటరూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయాలలో మార్పులు చేర్పులు సర్వ సాధారణంగా మారిన ఈ రోజుల్లో తాజా గాగత కొన్నిరోజులగా హాట్ టాపిక్ గా మారింది తుమ్మల రాజకీయ భవిష్యత్తు. ఇప్పటివరకు



2 లో..

## ఎవరికీ పట్టని.. గోస

## రామయ్య సాక్షిగా చట్టానికి తూట్లు

**కట్టడి చేయలేని ఖాకీలు**

**గోమాతను అడ్డం పెట్టుకుని ఆక్రమ వసూళ్ళు**

**కబేళాలకు తరలిపోతున్న లక్షలాది గోమాతలు**

**అక్రమార్కుల ధన దాహానికి బలవుతున్న పశుసంపద**

**యథేచ్ఛగా భద్రాద్రి మీదుగా గోవుల అక్రమ రవాణా**

**రూ.కోట్లలో అవినీతి వ్యాపారం**

**చెక్‌పోస్టులే కేంద్రంగా నిత్యం వసూళ్ళ పర్వం**

**ఏఎస్పీ ఆదేశాలు సైతం బేఖాతర్**

**కేసులు పెట్టినా ఆగని అవినీతి దందా**

**అన్నపూర్ణ గోశాల నుండి అనుమతులు చూపించి తరలిస్తున్న గోవులు**

**జాడ లేని గోసంరక్షణ సమితి ..**

**స్పందించని హిందూ ధార్మిక సంఘాలు**

భద్రాచలం, ప్రభాతవార్త :

శ్రీ సీతారాముల సాక్షిగా గోవధ నిషేధ చట్టం నీరుగారిపోతోంది. తల్లి తరువాత తల్లి అంతటి స్థానాన్ని కలిగిన గోమాతల అక్రమ వ్యాపారాలకు భద్రాచలం డివిజన్ కేంద్రంగా మారింది. గత రెండు సంవత్సరాలుగా డివిజన్‌లోని చర్ల, దుమ్ముగూడెం మండలాల నుండే కాకుండా అటు ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రషాల నుండి ఇటు ఆంధ్రప్రదేశ్‌లోని ముంపు మండలాల నుండి లక్షలాది గోవులు భద్రాచలం మీదుగా కబేళాలకు తరలిపోతున్నాయి. కానీ ఇటీవల కాలంలో అక్రమ రవాణా మరింత శృతిమించి ధనార్జనే ధ్యేయంగా బరితెగించారు. పవిత్రమైన గోవులను నిత్యం భద్రాచలం మీదుగా పదుల సంఖ్యలో ట్రాలీ ఆటోలు, కంటైనర్‌లలో కబేలాలకు తరలిస్తున్నారు. ఈ విదంగా తరలించే సమయంలో ట్రాలీ ఆటోలలో, కంటైనర్‌లలో పరిమితికి మించి కిక్కిరిసి గోవులను తరలిస్తున్నారు. ఇట్టి సమయంలో ఒక దానిపై ఒకటి పడి గోవులు ఘోష పడుతుంటే అట్టి హృదయవిధారకరమైన సంఘటన చూసి గో ప్రేమికులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.ఇట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నీచులకు అడ్డకట్ట వేయాల్సిన రెవెన్యూ, పోలీసు, ఫారెస్టు, వ్యవసాయ అధికారులు,కొందరు పాత్రికేయులు వీరికి సహకరిస్తూ వారి వద్ద నుండి అక్రమ వసూళ్ళుకు పాల్పడుతూ పాపపు సొమ్మును మూటగట్టుకుంటున్నారు.



**ఖమ్మంలో తట్టెడు మట్టి పోయనివాడు**

## అసెంబ్లీ గేటు తాకనీయను అంటాడా?

**ఖమ్మం అభివృద్ధికి ఒక్క శిలాఫలకం అయినా వేశాడా?**

**టక్కుటమారా విద్యలను ప్రజలు తిప్పికొట్టాలి**

**చైతన్యవంతమైన ఖమ్మంలో నీ డబ్బు రాజకీయాలు పనిచేయవు**

**పొంగులేటి టార్గెట్‌గా మంత్రి పువ్వాడ హాట్ కామెంట్స్**

**తుమ్మలకు కేసీఆర్ ఎంతో ప్రధాన్యతనిచ్చారని వ్యాఖ్యలు**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

**టక్కు టమార గోకర్ల గజకర్ల విద్యలు, డబ్బు రాజకీయాలు చైతన్యవంతమైన ఖమ్మం జిల్లా ప్రజల ముందు చెల్లవని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం అభివృద్ధిలో తట్టెడు మట్టి కూడా పోయనివారు కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనివ్వమని శపథాలు చేస్తున్నారని పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన వేరువేరు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావులపై పరోక్ష వ్యాఖ్యలు చేశారు.**

తొలుత ఖమ్మం బస్టాండ్‌లో ఆర్టీసీ కన్వెన్షన్ సెంటర్ శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి పొంగులేటి టార్గెట్‌గా విమర్శనాస్త్రాలు సందించారు. జిల్లా అభివృద్ధికి ఒక్క శిలాఫలకం కూడా వేయని వారు, అభివృద్ధి అంటే ఏమిటో తెలియని వారు కూడా కేసీఆర్‌ను గద్దె దింపుతామని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ముసలి కన్నీరు కారుస్తూ వచ్చే రాజకీయ నిరుద్యోగుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. డబ్బు సంచులతో రాజకీయాలు చేయాలని చూస్తున్న అవకాశవాద నాయకులను తరిమికొట్టాలని కోరారు.

### తుమ్మలకు ఏం తక్కువ చేశాం?

తెలుగుదేశం పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి మంత్రిని చేసిన సీఎం కేసీఆర్ ఎంతో ఉదారతను చాటుకున్నారని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన తుమ్మలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఓడిపోయిన వ్యక్తికి పార్టీలో గౌరమిచ్చామన్నారు. ఎవరికో కడుపు నొప్పి వచ్చిందని, మనందరికీ కడుపునొప్పి రావాలని కోరుకోవడం తప్పు అని అన్నారు. ఎప్పుడు మేమే రాజకీయాలు చేస్తామని భావిస్తే యువకులు రాజకీయాల్లోకి ఎలా వస్తారని ప్రశ్నించారు. ఇంకో తరాన్ని తయారు చేయాల్సిన బాధ్యత కూడా ఉందన్నారు. ఓడిపోయిన కానీ ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇచ్చి మళ్లీ పోటీకి దింపామన్నారు. గతంలో మంత్రి పదవులు కొత్తగూడెం, సత్తుపల్లికి వెళ్లాయని మరోసారి అవకాశమిస్తే ఖమ్మాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతానన్నారు.



16వ పేజీలో...

## ఓటు ప్రాధాన్యతను యువతకు తెలియజేయాలి : కలెక్టర్



16వ పేజీలో...

## అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేందుకు ప్రత్యేక క్యాంపులు

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

# ఎవరికీ పట్టని గోస

**(మొదటి పేజీ తరువాయి..)**

హిందువుల ఆరాధ్య దైవం గోవులను సమాజంలో కొంతమంది మూర్ఖులు కోడి, మేక వంటి జంతువుల వలే భావించి వాటి మాంసాన్ని విక్రయిస్తున్నారు. గోవుకు ప్రపంచంలో మరే జంతువుకు లేని ప్రత్యేకతలు కలిగి ఉంటుంది. వైద్యశాస్త్రానికి అర్థం కాని రోగాలను సైతం గో మూత్రంతో తరిమికొట్టగల శక్తి గోమాతకు ఉంది. హిందువులు నూతన గృహప్రవేశ సమయంలో గోపంచకాన్ని పవిత్రం చేయడానికి వాడతారు. గో మూత్రం గంగాజలం అంతా పవిత్రమైనదిగా భావిస్తారు. హిందువుల పశు సంపదను పూజిస్తారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అతి తక్కువ ధరలకు గోవులను కొనుగోలు చేసి ఖబేలాలకు తరలించడం ద్వారా లక్షలాది రూపాయలు సంపాదించడంలో ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు అత్యధికంగా పూనుకుంటున్నారు. ఇట్టి అక్రమ రవాణాపై ప్రభాతవార్త మరింత లోతుగా పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూశాయి. నీచమైన వ్యాపారానికి ఒడిగట్టిన వారి వద్ద నుండి నెలవారీలుగా రెవెన్యూ, పోలీస్, ఫారెస్టు, కొంతమంది జర్నలిస్టులు రేటు నిర్ణయించుకుని సహకరిస్తున్నట్లు తెలిసింది.

**-కట్టుతప్పిన ఖాకీలు**

భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా అక్రమ వ్యాపారాలకు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకోవాల్సిన పోలీసు యంత్రాంగం క్రమశిక్షణ తప్పుతుందని అభియోగాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా భద్రాచలం పట్టణంలో అక్రమ ఇసుక, మట్టి రవాణాకు, పశువుల రవాణాకు కింది స్థాయి సిబ్బంది సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. భద్రాచలం పట్టణంలో నూతన గృహ నిర్మాణం చేపడితే దానికి సంబంధించిన ఇసుక రవాణా ఎక్కడి నుండి వస్తుంది .. ఏ సమయంలో వస్తుంది .. ఎవరు సరఫరా చేస్తున్నారు .. అనే సమాచారం తెలుసుకుని వారి వద్ద నుండి వారి వద్ద నుండి ముడుపులు స్వీకరించి ఆశ్వీస్సులు అందిస్తున్నట్లు సమాచారం. భద్రాచలం మీదుగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రతి నిత్యం 20 నుండి 30 వాహనాలు పశువులను తరలిస్తుంటే ట్రాలీ ఆటోకు ఒక రేటు, కంటైనర్‌లకు ఒక రేటు నిర్ణయించి పక్కా సమాచార వ్యవస్థను ఏర్పరుచుకుని వాహనం బయలు దేరిన స్థానం నుండి భద్రాచలం చెక్‌పోస్టు దాటే వరకు బాధ్యత తీసుకుని సహకరిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గోవుల అక్రమ రవాణా చేస్తున్న వారి సామాజిక వర్గానికి చెందిన పోలీసు కానిస్టేబుల్ ఈ అవినీతి దందాలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఈ దందాకు పాల్పడుతున్న ఒక కానిస్టేబుల్‌పై స్థానిక ఏఎస్పీ పారితోష్ పంకజ్ క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. నిత్యం పట్టణంలో అనేకచోట్ల అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న వారిపై దృష్టి కేంద్రీకరించి తీవ్ర స్థాయిలో హెచ్చరించినట్లు సమాచారం. అదేవిధంగా క్రమశిక్షణకు మారుపేరైనా పోలీసు వ్యవస్థలోనే కింది స్థాయి ఉద్యోగులు కట్టు తప్పుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక అధికారిని హెచ్చరించినట్లు వినికిడి. గోవుల అక్రమ రవాణా చేస్తున్న వారి వద్ద నుండి ప్రతి రోజు ముడుపులు ముడుతున్నాయని అది ఒకరిద్దరికే చెందుతున్నాయని సమాచారం తెలుసుకున్న రాత్రి సమయంలో విధులు నిర్వహించే మిగిలిన కింది స్థాయి పోలీసు సిబ్బంది కూడా ఇటు చర్ల రూట్, అటు కూనవరం రూట్‌ల జాతీయ రహదారులపై నిఘా పెట్టి ఆటోలను, కంటైనర్‌లను ఆపి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారు. మరికొంత మంది విధులు నిర్వహించాల్సిన ప్రదేశాలను వదిలి అక్రమ వసూళ్ళ కొరకు చెక్ పోస్టు వద్దకు చేరి దందాకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా వ్యవసాయ శాఖ తనిఖీ కేంద్రంలో అక్రమ వ్యాపారం చేసే సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తితో పాటు అదే సామాజిక వర్గానికి చెందిన పోలీసు సిబ్బందిలు ఫోన్‌పేల ద్వారా నగదు బదిలీలు దందా నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఆ విధంగా గోమాతలను ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ రవాణా కింది స్థాయి సిబ్బంది పాలిట కల్పవృక్షంగా మారిందనడం అతిశయోక్తి కాదు. భద్రాచలం మీదుగా వేలాదిగా తరలి పోతున్న గోమాతల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో అటు అధికారులు, అటు ప్రజాసంఘాలు విఫలమయ్యాయి. కోట్ల రూపాయల్లో ఇటువంటి అక్రమ వ్యాపారంకు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం కేంద్ర బిందువు కావడం సిగ్గుచేటు. ఇటువంటి నీచమైన అక్రమ వ్యాపారం, వసూళ్ళులకు పాల్పడుతున్న సంఘటనలను సమాజానికి, అధికారులకు తెలియజేయాల్సిన మీడియాలో కొంతమంది సైతం ఈ పాపంలో పాలుపంచుకుంటున్నారంటే వారిని ఏం అనాలో అర్థం కావడం లేదని జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇటువంటి నీచమైన వసూళ్ళకు పాల్పడుతున్న వారికి కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు ఏఎస్పీకు విన్నవించుకున్నట్లు సమాచారం.

**-ఏఎస్పీ ఆదేశాలు సైతం బేఖాతర్**

సామాజిక మాధ్యమాల్లోను, హిందూ ధార్మిక సంఘాల ఆరోపణలపై స్పందిస్తూ భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ అక్రమ గోమాతల తరలింపుపై ఉక్కుపాదం మోపి చర్యలు తీసుకున్నారు. గత కొద్ది రోజులు స్వయంగా తానే రంగంలోకి దిగి అక్రమ రవాణా చేస్తున్న వందలాది గోవులను స్వాధీనం చేసుకుని పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు తరలించారు. అట్టి గోవుల అక్రమ తరలింపులకు పూనుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ తరలించడానికి ఉపయోగించిన వాహనాలను సైతం అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. తనతో పాటు తన పరిధిలో ఉన్న సిబ్బందిని కూడా ప్రతి రోజు గోవుల అక్రమ రవాణాపై తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు. పోలీసులు ఏఎస్పీ ఆదేశాలను కొద్దిరోజులు పాటించారు. ఎప్పుడైనా గోవుల ఆక్రమ రవాణా ,గోవులను హింసిస్తూ రవాణా చేస్తున్న వారిపై ఏఎస్పీకు ఫిర్యాదు చేస్తే వారి ఆదేశాల మేరకు మాత్రమే కేసులు నమోదు చేస్తున్నారు తప్పా మిగిలిన సమయాల్లో పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా పట్టణంలో అక్రమ ఇసుక, మట్టి, దందాలను యధేచ్ఛగా కింది స్థాయి పోలీసు సిబ్బంది కన్నుసన్నల్లోనే నడుస్తుందని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షలలో లాభాలు పంట పండిస్తున్న అక్రమ గో వ్యాపారానికి అలవాటు పడిన నీచులు ఎన్ని కేసులు పెట్టినా లెక్కచేయకుండా యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇటువంటి వారిపై కఠినంగా శిక్షించాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

**-అన్నపూర్ణ గోశాల నుండి అనుమతులు చూపించి తరలిస్తున్న గోవులు**

భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఎటువంటి అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని సంబంధిత అధికారులు అడ్డుకుని కేసులు నమోదు చేసి అట్టి పశువులను పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు అప్పగిస్తుంటారు. ఆ విధంగా అప్పగించిన వందలాది పశువులను అక్రమ రవాణా చేస్తున్న వారు తరువాత అనుమతి పత్రాలను చూపించి తరలించుకెళ్ళినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై గోశాల నిర్వహకులను ప్రభాతవార్త వివరణ కోరగా .. గోశాల నిర్వహకుడు ఆంజనేయ శర్మ మాట్లాడుతూ .. తన గోశాల పరిమితిని మించి గోవులు తరలి వస్తున్నాయని వీటి పోషణ కష్టతరంగా మారడంతో ఒప్పంద పత్రాల మీద సంతకాలు పెట్టించుకుని ఎద్దులను, కోడె దూడలను, రైతులకు ఉచితంగా ఇస్తున్నామని, ఆవులను గోశాల వద్దే ఉంచి పోషణ అందిస్తున్నామని అన్నారు. అనుమతి పత్రాల ద్వారా వ్యాపారస్తులకు గోవులను ఇవ్వడం అనేది ఇంతవరకు జరగలేదని తెలియజేశారు.

**-జాడ లేని గోసంరక్షణ సమితి .. స్పందించని హిందూ ధార్మిక సంఘాలు**

భద్రాచలం డివిజన్ కేంద్రంగా లక్షలాదిగా గోవులు కబేలాలకు తరలిపోతున్నా గోసంరక్షణ సమితి, హిందూ ధార్మిక సంఘాలు స్పందించడం లేదని పశుప్రేమికులు బహిరంగంగానే మండిపడుతున్నారు. గోమాతను పూజిద్దాం .. గో మాతను రక్షిద్దాం .. జై గోమాత జైజైగోమాత అని ఉపన్యాసాలు ఇచ్చే గోసంరక్షణ సమితి గోవుల అక్రమ రవాణాపై స్పందించాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు. స్వయాన భారత ప్రధాని నరేంద్రమోడీ ని గోమాతను జాతీయ ప్రాణిగా గుర్తించాలని గోమాత విశిష్టత, ప్రాధాన్యత సమస్త మానవాళికి తెలియజేయాలని కోరుతూ బాలకృష్ణగురుస్వామి హైద్రాబాద్ నుండి అలిపిరి వరకు పాదయాత్ర నిర్వహించిన సంఘటన తెలిసిందే. ఇటువంటి స్వాములు సైతం భద్రాచలం కేంద్రంగా జరుగుతున్న గో ఘోషపై దృష్టి కేంద్రీకరించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అడపా దడపా బిజెపి పార్టీకి చెందిన కొంతమంది కార్యకర్తలు గో అక్రమ రవాణాను అడ్డుకుని పోలీసులకు అప్పజెప్పి చేతులు దులుపుకుంటున్న సంఘటనలే తప్పా తరువాత జరుగుతున్న పరిస్థితులపై దృష్టి కేంద్రీకరించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా హిందూ ధార్మిక సంఘాలు, గోసంరక్షణ సమితి గోమాతలను కాపాడడంలో దృష్టి కేంద్రీకరించి భద్రాచలం కేంద్రంగా పటిష్టమైన ఉద్యమం చేపట్టాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

# తుమ్మలతో సిఎల్పీనేత మల్లు భట్టివిక్రమార్క భేటీ

**(మొదటి పేజీ తరువాయి..)**

తిరుగులేని మహా రాజకీయ యోధుడుగా ఉన్న తుమ్మలకు ఆయన ఉన్న పార్టీ బిఆర్ఎస్ లో టిక్కెట్ కేటాయించకపోవడం నుండి తన అనుచర వర్గాలు, అనూహ్యాయులు గందరగోళంలో పడ్డ సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తుమ్మల రాజకీయ ప్రస్థానం గురించి అంతర్మథనంలో పడ్డారు. హైదరాబాద్ నుండి ఖమ్మంకు వచ్చిన తుమ్మలకు గత కొన్ని రోజుల క్రితం అభిమానులు సందడి చేశారు. ఆ క్రమంలో ఎక్కడా కూడా బిఆర్ఎస్ జెండాలు గానీ, కేసీఆర్ ఫ్లెక్సీలు గానీ కానరావకపోవడంతో అక్కడే తుమ్మల రాజకీయ రూటు మార్చారనే వార్తలు దావానలా వ్యాపించాయి. అటు తర్వాత తుమ్మల ప్రసంగంలో కూడా కనిపించిన భావోద్వేగం పలువురి తుమ్మల అభిమానులను కలవర పరిచింది. నాటినుండి నేటి వరకు మండలంలో ఉన్న తుమ్మల స్వగృహం గండుగులపల్లికి అతిరథ మహారథులు క్యూలు కడుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలు తుమ్మల వైపు చూస్తున్నారని మండలంలో చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ లోని తుమ్మల నివాసంలో ఆగష్టులో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బేటీ కావడంతో బిఆర్ఎస్ కు కంటి మీద కునుకులేకుండా పోయిందనే చర్చలు వినిపిస్తున్నాయి. అటుపిమ్మట కాంగ్రెస్ రాష్ట్ర ప్రచారకమిటీ కో కన్వీనర్, మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం లోని తుమ్మల నివాసంలో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం కొసమెరుపుగా అభిమానులు భావించారు. ఆదివారం గండుగులపల్లి లోని తుమ్మల స్వగృహంలో మధిర ఎంఎల్ఏ ,సిఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భం చోటు చేసుకుంది. ఈ క్రమంలో తుమ్మల నివాసం వద్ద భారీగా కార్యకర్తలు, అభిమానులు సందడి చేశారు. తుమ్మలకు మళ్ళీ పూర్వ వైభవం సంతరించినట్లుగా అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. భట్టి విక్రమార్కను ప్రేమతో ఆహ్వానించిన తుమ్మల శాలువాతో సత్కరించి గౌరవించారు. దాదాపుగా గంట సేపు ఏకాంతంగా ఇరువురు రాజకీయ అంశాలపై చర్చించినట్లు తెలుస్తుంది.

ఐతే భట్టి విక్రమార్క ,తుమ్మల ను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని, మంచి భవిష్యత్తు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. కాగా పాలేరు అసెంబ్లీ టిక్కెట్ తనకు కావాలని, అక్కడ నేను గెలిచి చూపించాలనేదే తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో కూడిన కోరిక కోరినట్లు కొందరు అభిమానులు వెల్లడించారు. త్వరలోనే కార్యకర్తల అభీష్ట మేరకు ఏ పార్టీలో చేరబోయేదాని విషయమై తుమ్మల క్లారిటీ ఇవ్వనున్నట్లు సమాచారం. భట్టి విక్రమార్క రాకతో తుమ్మల కాంగ్రెస్ పార్టీలోకి దాదాపుగా చేరినట్లే అనే చర్చలు మాత్రం అభిమానులనుండి ప్రచారం జరుగుతుంది.

కార్యక్రమంలో వివిద పట్టణాల నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తుమ్మల అభిమానులు పాల్గొన్నారు. సత్తుపల్లికి చెందిన మట్టా దయానంద్ ప్రత్యేకంగా కనిపించారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు




జాంబవంతుడు సొసైటీకి ప్రశంసలు

**ఖమ్మం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త ః** నగరంలోని కాల్వఒడ్డు మహాప్రస్థానం హిందూ స్మశాన వాటికలో ఆదివారం కాటికాపరి జాంబవంతుడు సొసైటీ ఆధ్వర్యంలో కాటికాపరులు అనాధశవానికి అంత్యక్రియలు నిర్వహించారు. త్రీ టౌన్ ఏరియాలో అనారోగ్యంతో బాధపడుతూ రోడ్డు వెంట గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. మృతి చెందిన డెడ్ బాడీ కనిపించడంతో స్థానికులు కాటికాపరులకు సమాధానం అందించారు. మానవత దృక్పదంతో ఆలోచించి సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించి ఔదార్యం చాటుకున్నారు. వారు చేసిన సేవా కార్యక్రమాన్ని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు మాట్లాడుతూ..... నగరంలోని ప్రజలకు అనాథ శవాలు ఎక్కడ కనిపించిన మాకు విషయాన్ని చెరవేస్తే ఉచితంగా అంత్యక్రియలు నిర్వహిస్తామని తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడతున్నామని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కనీసం సొంత కుటుంబం సభ్యులు కూడా మృతి చెందిన వారిని చూడటానికి దగ్గరకు రాలేదని, అటువంటి పరిస్థితుల్లో అంత్యక్రియలు నిర్వహించామని తెలిపారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తమలాంటి వారికి ప్రభుత్వం స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కె సైదులు, పడిశాల వీరస్వామి, చుక్కయ్య, కె కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో గాడి తప్పుతున్న 'యువత'

- మద్యం మత్తులో వీరంగాలు,దాడులు- గ్రూపులుగా మారిరోడ్లపై వీరంగాలు చేస్తున్న వైనం- పోలీసులు చర్యలు చేపట్టాలంటున్న ప్రజలు

**భావితరాలకు దిక్సూచిగా మారాల్సిన యువత నడవడి పక్కదారి పడుతోంది...**

**మారుతున్న సాంకేతిక విజ్ఞానపు పోకడలు వీరిలో భవిష్యత్‌కు బాటలు వేయకపోగా జులాయిలుగా మారుతున్నారు. కొత్తకొత్త అలవాట్లు ప్రాశ్చాత్యంను పోలేవిధంగా వేషధారణలతో యువత మద్యంకు బానిసలుగా మారి చేస్తున్న వికృత చేష్టలు,ఒకరిపై ఒకరు వర్గాలుగా గ్రూపులుగా మారి చేసుకుంటున్న దాడులు వెరసి పట్టణంలో మరోమారు విషసంస్కృతికి బీజాలు పడుతున్నాయా అన్న సందేహాలు వెలువెత్తుతున్నాయి. గతంలో దశాబ్దాల క్రితం కొనసాగిన రాజకీయ ప్రభాల్యపు జాడలతో పొడచూపిన ఆధిపత్యపు దాడుల సంస్కృతి విధానాల నుండి ప్రస్తుతం శాంతియుతం గా మారిన మధిర ప్రాంతంలో ప్రస్తుతం వెలుగుచూస్తున్న సంఘటనలు గత కాలపు రౌడీయిజాన్ని గుర్తుచేస్తూ ఆందోళపనలు కలిగిస్తున్నాయంటే అతిశయోక్తికాదేమో...**

*మధిర,సెప్టెంబర్3ప్రభాతవార్త*

చారిత్రాత్మక విప్లవాల నేపథ్యం తో పాటు రాజకీయ చైతన్యానికి మారుపేరుగా కళలకు కళాకారులకు మేధావులకు పుట్టినిల్లుగా ఉన్న మధిర ప్రాంతంలో భిన్నమైన సంస్కృతికి బీజాలు పడుతున్నాయి. మద్యంతో పాటు ఇతర మత్తుపదార్థాలకు నెలవుగా మారడమే కాకుండా యువత ఎక్కువగా వీటికి ప్రాధాన్యత నిస్తూ మత్తులో జోగుతుండడం ఇటీవలి ఎక్కువగా కనిపిస్తోంది. ప్రధానంగా మధిర పట్టణంలో పెరిగిన బార్లు,మద్యం దుకాణాలు, వీటికి సమాంతరంగా మారిన బెల్ట్‌షాపుల ద్వారా





మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతుండగా, దీనికి తీసిరాదన్న విధంగా గంజాయి అమ్మకాలు కూడా కొనసాగుతుండడం, ఇవి ప్రత్యేకించి యువతను దృష్టిలో పెట్టుకుని జరుగుతుండడం జగమెరిగిన రహస్యమే. మధిర పట్టణానికి చెందిన పలు ప్రాంతాలకు చెందిన యువకులుతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వారు పెద్దఎత్తున మధిరకు వస్తుండడం మద్యం సేవనాలు చేస్తుండడం జరుగుతున్న క్రమంలో పాతకక్షలు, అనవసర విషయాలపై బార్‌షాపుల్లో చర్చలు చేయడం తద్వారా ఇరువురు వాగ్వాదానికి దిగడం అదికాస్తా గ్రూపులు, గ్రామాల మధ్య తగాదాలుగా మారడం ఇరువర్గాలు విచ్చలవిడిగా రోడ్డుపై కర్రలు, ఇతర మారణాయుధాలుగా అందుబాటులో ఉన్న వాటితో దాడులకు పాల్పడడం వంటి సంఘటనలు పరిపాటిగా మారుతున్నాయి. గతంలో జరిగిన పలు సంఘటనల్లో పలువురు గాయాలపాలుకాగా, రెండురోజుల క్రితం రోడ్డుపై మద్యం మత్తులో యువకులు అంబేద్కర్‌సెంటర్ ప్రాంతంలో కర్రలతో బాహాబాహీకి దిగడం సుమారు అరగంటపాటు ఈవ్యవహారం జరుగుతున్నా స్థానికులు చూస్తూ ఉండడం తప్ప అడ్డుపోతే తమకేమి జరుగుతుందోనన్న భయం కలిగించేలా పరిస్థితి నెలకొనడం గమనార్హం. ఇదిలా ఉండగా దాడులకు పాల్పడిన వారికి, గాయాలపాలైన వారికీ ఏదో ఒక రాజకీయపక్షాలకు చెందిన నాయకుల అండదండలు ఉంటుండడంతో ఫిర్యాదులు అందినా పోలీసులు మిన్నకుండిపోతున్నారన్న అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రధానంగా కొనసాగుతున్న ఈసంఘటనల్లో పాత్రదారులుగా ఉంటున్న వారంతా యువకులే కావడం గుర్తించాల్సిన అంశం. బారు షాపులే కాకుండా బెల్ట్‌షాపులు కూడా అడ్డాలుగా మారుతుండగా, ప్రధానంగా యువతకు గంజాయి అందుబాటులో దొరుకుతుండడం వాటికి కొంతమంది యువత బానిసలుగా మారినట్లు సమాచారం. రాజకీయ అవసరాలకు వాడుకుంటున్న కొంతమంది చోటామోటా నాయకులు యువకుల భవిష్యత్‌పై దృష్టిసారించి మంచి ఆలోచనల దిశగా వారిని నడపాల్సింది మరిచి స్వప్రయోజనాలకు వినియోగించుకుంటూ చెడుఅలవాట్లకు బానిసలుగా మారేందుకు పరోక్షంగా దోహదం చేస్తున్నారన్న ఆరోపనలు కొంతమంది నాయకులపై బహిరంగ విమర్శలు వినవస్తుండడం గమనార్హం. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం ఈఅంశంపై దృష్టిసారించి,యువతకు కౌన్సిలింగ్‌తో పాటు అవసరమైతే చట్టపరిధిలో చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఉద్యమకారులకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

*కోదాడ టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

సెప్టెంబర్ 17 స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే గద్దర్ అన్న యాదిలో సంస్మరణకు యువత కదం తొక్కాలని ఓమూ జేఏసి నాయకులు కందుల మధు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కోదాడ నియోజకవర్గ స్థాయిలో ఆరు మండలాల తెల ంగాణ ఉద్యమ కారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కోసం తొలిదశ నుండి మలిదశ వరకు జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించిన రాజకీయ పక్షాలకే భవిష్యత్‌లో తమ మద్దతు ఉంటుందన్నారు. ప్రజా సంఘాలు, ఉద్యమకారులను గుర్తించే రాజకీయ పక్షాలు ఈ నెల 17న జరగబోయే గద్దర్ యాదిలో సభలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా ఆరు మండలాలకు సన్నాహక కమిటీలను నియామకం చేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓయు అధ్యక్షుడు ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్, మాత ంగి మురళి, వినోద్, రవినాయక్, మేకల వీరబాబు, నవీన్, బండి గోపి, చింతల సాయిగోపి, కూరపాటి క్రాంతికుమార్, కె. సాయి తదితరులు పాల్గొన్నారు.

# రేకులు కూలి తృటిలో తప్పిన ప్రమాదం

*అనంతగిరి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

అకాల వర్ష ం.. ఈదురుగాలుల భీభత్స ంతో ఇంటి రేకులు కూలి తృటిలో తప్పిన ప్రమాదపు ఘటన మండల పరిధిలోని కొత్త గోల్‌తండా గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. భాదితురాలు తెలిపిన వివరాల ప్రకారం శనివారం అర్ధరాత్రి అకాల వర్షం, ఈదురుగాలులు రావడంతో పెద్ద శబ్దంతో ఇటుక రాయి రేకులపై పడ్డాయి. ఇంట్లో పడుకున్న ఇద్దరు మహిళలు ఒక బాబు అకస్మాత్తుగా లేచి భయభ్రాంతులకు గురయ్యారు. పడుకున్న ఒక్క అడుగు ముందు పడడంతో ప్రమాదం తప్పిందని అదే అడుగు కింద పడి ఉంటే ముగ్గురుం మృతి చెందే వారమని భాదితురాలు శాదర తెలిపారు. ఆ భయంతోనే రాత్రంతా మేల్కొని ఉన్నామని తెలిపారు. సరైన నివాసం లేక రేకుల ఇ ంట్లో అవస్థలు పడుతూ కాలం వెల్లదీస్తున్నట్లు ఆమె తెలిపారు. గృహలక్ష్మికి ధరఖాస్తులు చేసుకున్నానని, గృహలక్ష్మి రావాలని ఆమె



అధికారులను కోరారు. కొన్ని సంవత్సరాల క్రితం కొడుకు మృతి చెందగా ఇటీవల కాలంలోనే భర్త కూడా మరణించడంతోఓ ఆమెకు పెన్షన్ రావడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి గృహలక్ష్మి పెన్షన్ ఇప్పించాలని ఆమె కోరారు.

## నేరాలు-దారుణాలు



# మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*

నిద్రిస్తున్న మహిళ మెడలో గుర్తు తెలియని వ్యకిన బంగారం గొలుసు అపహరించుకోయిన సంఘటన ఆదివారం పట్టణంలోని చోటు చేసుకుంది. స్థానిక కాళింగులబజార్‌లో నివాసం ఉంటున్న మహిళ కిటీకి పక్కన నిద్రిస్తుండగా తెల్లవారుజామున ఓ దొంగ మహిళ మెడలో గల బంగారు గొలుసును గుంజుకెళ్ళాడు. దీంతో సదరు మహిళ కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు, కుటుంభీకులు వచ్చే సరికి ఆ దొంగ గొలుసును తెంపుకొని పరారయ్యాడు. దొంగ ఎత్తుకెళ్ళిన గొలుగు బరువు దాదాపు 24గ్రాములు ఉంటుందని బాధితురాలు వాపోయింది. ఈ విషయంపై కుటుంబ సభ్యులు పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు.

# గుర్తు తెలియని వృద్ధుడు మృతి



*ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 03*

మండలంలోని కలకోట గ్రామంలో గుర్తు తెలియని వృద్ధుడు ఆదివారం మృతి చెందాడు. సంఘటనా స్థలానికి పోలీసులు, ఆర్కె ఫౌండేషన్ రెస్క్యూ టీం సభ్యులు చేరుకున్నారు. మృతుడు గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించి బంధువులకు సమాచారం అందించారు. వృద్ధుడు భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్టు తెలుస్తోంది. మృతదేహాన్ని మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆర్కె ఫౌండేషన్ సభ్యులు దోర్నాల రామకృష్ణ, జ్యోతి సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# మండలంలో ఘనంగా బోనాలు



*నడిగూడెం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

మండల ంలోని బృందావనపురం, రామాపురం, వల్లాపురం, ఎఖ్లాస్ ఖాన్‌పేట తదితర గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వ హించారు. మహిళలు బోనాలను ఎత్తుకుని గ్రామ వీధుల గుండా ప్రదర్శన నిర్వహించి ముత్యాలమ్మ గుడికి చేరుకుని బోనాలు సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురవాలని పంటలు మంచిగా ప ండాలని ముత్యాలమ్మ దేవతను వేడుకున్నారు. బోనాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకుని వేడుకల్లో పాల్గొని ఆనందోతా ్సహాలతో జరుపుకున్నారు. ఇళ్ల ముందు అలికి ముగ్గులు వేసి వాకిళ్లను ఆకర్షణీయంగా అలంకరించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ముత్యాలమ్మ దేవతను వేడుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు వేడుకల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేశారు.

# ఓటర్ నమోదు కేంద్రాల పరిశీలన

*నడిగూడెం, ె ప్రభాతవార్త*

మండల ంలోని బ ృ ం దా వ న ప ు ర ం, వేణుగోపాలపురం, నడిగూడెం గ్రామాల్లో ఓటర్ల నమోదు కేంద్రాలను ఆదివారం కోదాడ ఆర్డీవో సూర్య నారాయణ పరిశీలించారు. నూతన ఓటర్ల నమోదు. మార్పులు, చేర్పులు తదితర వివరాలను బిఎల్‌వోలను

## పదవ తరగతి టీసీ పోయినది

బాణోత్ గణేష్ తండ్రి జాను అనే నేను మాది శుద్ధవాగు తండా గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా. నేను కాకరవాయి జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్‌లో 2023 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేశాను. తెలంగాణ ప్రభుత్వం 2023 ఏప్రిల్ 23న నిర్వహించిన బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణులై ఖమ్మం ఎక్సలెంట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా కాకరవాయి హైస్కూల్‌లో టీసీ తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో పోయినది. దొరికిన వారు ఈ కింది ఫోన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు. **సెల్ : 83746 39598**




## మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల ప్రభాతవార్త:



మీకోసం మేమున్నాం టీం చర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 94 వారం కార్యక్రమంలో భాగంగా చిట్టిబోతుల లక్ష్మీ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు వేణు, పద్మావతిల రూ.4వేల వితరణతో ఆదివారం మధ్యాహ్నం చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ.. గత 94 వారాలుగా జరుగుతున్న ఈ వారాంతపు అన్నదానంకు సహకరిస్తున్న అన్నదాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిటాల రమణ, నీలి సింహాచలం, దొడ్డి రమణారావు, సొల్లంగి నాగేశ్వరరావు, గొమ్ముగూడెం చారి, తన్నీరు శ్రీను, రంగు లక్ష్మీనారాయణ, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ గృహలక్ష్మి

### బిఆర్ఎస్ జిల్లా ప్రతినిధి కోలేటి భవాని శంకర్

ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 03

అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తిస్తుందని నియోజకవర్గంలోని ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బిఆర్ఎస్ జిల్లా ప్రతినిధి కోలేటి భవాని శంకర్ అన్నారు. ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డులో గల బిఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులతో పాటు అర్హులైన బిసి, ఎ స్సీ, మైనార్టీ, ఓసి కులాల వారికి రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. రాష్ట్ర విప్, పినపాక ఎంఎల్ఎ రేగా కాంతారావు ఏజెన్సీలోని అన్ని కులాల వారికి గృహలక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరు చేయించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. అందుకు స్పందిచ సిఎం అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కొంతమంది ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. అలాంటి వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. గిరిజనేతరుల తరుపు వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినందుకు కృషి చేసిన విప్ రేగా కాంతారావుకు గిరిజనేతర ప్రజల తరుపున జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరికలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసన సభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు సమోంలో బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు షేక్ అనీఫ్, కాశీం, జహీర్, అఫ్రోజ్, ఎస్కే మీరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అఖిల భారత యాదవ్ మహాసభ తరపున అభిషేక్‌కు ఘన సన్మానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఐర్ రెస్మెంట్‌లో యాదవులకు రిజర్వేషన్ కల్పించాలని సంకల్పంతో ఉత్తరప్రదేశ్ నుంచి భారతదేశం సైకిల్ యాత్ర చేస్తున్నటువంటి ఉత్తర ప్రదేశ్ వాసి అభిషేక్ యాదవ్‌ను ఆదివారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు దేగల రాజు యాదవ్, జిలాన యూత్ అధ్యక్షులు గొడపర్తి రాంబాబు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు కందుల రాము, ప్రచార కార్యదర్శి నరేష్, అఖిల భారత యాదవ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి దేగల ధర్మయ్య యాదవ్, యూత్ నాయకులు హరీష్ యాదవ్, గంగరాజు యాదవ్, మోహన్ యాదవ్, నవీన్ యాదవ్, మర్లపాటి రాజు యాదవ్, కోటేశ్వరావు యాదవ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ యాత్ర చేస్తున్నటువంటి అభిషేక్ యాదవ్‌కి నగదు రూపంలో సుమారు రూ.3వేలు సహాయం చేశారు.

## శ్రీశ్రీశ్రీ గుండాల సాయమ్మ తల్లికి శ్రావణమాస బోనాల జాతర

### - పూజారి రవికుమార్ ఆధ్వర్యంలో జాతర


**చుంచుపల్లి, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:**

మండలంలోని రుద్రంపూర్ పంచాయతీ గౌతంఖని ఓపెన్‌కాస్ట్ వద్ద రెండు వజ్రాల కొండ నడుమ 26 సంవత్సరాలుగా కొలువుదీరి భక్తులతో ఆరాధింపబడుతున్న శ్రీశ్రీశ్రీ గుండాల సాయమ్మ తల్లికి శ్రావణమాస బోనాల జాతరను పూజారి రవికుమార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా తల్లికి బోనాలు సమర్పించేందుకు రుద్రంపూర్ సీతారామ దేవాలయం నుంచి గుండాల సాయమ్మ ఆలయం వరకు ఆదివారం డప్పు వాయిద్యాలు నృత్యాలతో అమ్మవారికి పూనకాలతో ఘనంగా పండుగ వాతావరణంలో బోనాలు సమర్పించారు. రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ ఏరియాలకు గుండాల సాయమ్మ శ్యామలాదేవి పిలవబడే అమ్మవారు కొలిచిన వారికి కొంగుబంగారమే నిలుస్తుందని అన్నారు. అమ్మవారి చరిత్ర గౌతమ్‌ఖని ఓపెన్ కాస్ట్ ప్రారంభం కావడంతో 9 ఇంక్లైన్ ఏరియాలో ఉన్న ప్రజలను అక్కడి నుంచి ఖాళీ చేయించి ఆ ప్రదేశంలో మట్టి పోయడంతో అందులో గుండాల సాయమ్మ ఆలయం పూడిపోయింది. ఆ సమయంలో ఓబీ కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ల వదనద నేను లారీ క్లీనర్‌గా పనిచేసేవాడినని విశ్రాంతి సమయంలో ఆలయం సమీపాన పడుకోవడంతో అమ్మవారు నన్ను పూనడంతో ఇక్కడ ఆలయం నిర్మించాలని వాక్కు చెప్పడంతో సింగరేణి అధికారులు, కాంట్రాక్టర్లు పట్టించుకోలేదు. అయితే ప్రతీ రోజు ఏదో ఒక ప్రమాదం జరిగేదని, దీంతో అధికారులు ఆలయాన్ని నిర్మించేందుకు పూనుకున్నారని అన్నారు. సింగరేణి అధికారులు సీతారామ దేవాలయ కమిటీ వారు కలిసి ఆలయాన్ని నిర్మించారు. ఆలయాన్ని దాదాపు 26 సంవత్సరాలు గడుస్తోందని అమ్మవారిని ప్రతిష్టించిన నాటి నుంచి అమ్మవారికి పూజలు చేసూనత సేవ చేసుకుంటున్నారని, ప్రతీ ఏడాది శ్రావణమాసంలో మూడవ ఆదివారం బోనాల జాతర ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఆలయ పూజారి వెంట బోనాలతో శివసత్తులు, బోనాలు చెల్లించేందుకు వచ్చిన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## చింతకాని కాంగ్రెస్ మహిళాధ్యక్షురాలిగా ప్రగతి

ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 03



కాంగ్రెస్ పార్టీ మండల మహిళాధ్యక్షురాలిగా జగన్నాధపురం గ్రామానికి చెందిన తోటకూర ప్రగతి నియమితులయ్యారు. సిఎల్‌పి నేత, మధిర ఎంఎల్ఎ మల్లుభట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నియామక పత్రాన్ని జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు అంబటి వెంకటేశ్వరరావు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా తోటకూర ప్రగతి మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా పోరాటం చేస్తూ కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. తనను మండలాధ్యక్షురాలిగా నియమించినందుకు మల్లు భట్టి విక్రమార్కకు, అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందినికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కొత్తపల్లి పుష్ప, మండెపూడి కిషన్‌రావు, గంటెల కిరణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభత భేరి

### -కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం నందుల చిలక గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున ప్రభత భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎం పార్టీ దేశవ్యాప్త నిరసన పిలుపులో భాగంగా ప్రభత భేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కొండపల్లి శ్రీధర్‌లు తెలిపారు. అటవీ హక్కుల సంరక్షణ సవరణ చట్టం 2023ను రద్దు చేయాలని, నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని, ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాధాన్ని వ్యతిరేఖించాలని, ఉపాధి హామీ పథకంలో పని దినలను 200 రోజులకు పెంచాలని, కనీస వేతనం రూ.600 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోయం కృష్ణమూర్తి, సోయం రాములు, కారం సీతమ్మ, వెంకటమ్మ, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకంలో వికలాంగులకు ఇండ్లు కేటాయించాలి

*జఫర్‌గడ్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :*

జఫర్‌గడ్‌లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వికలాంగులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుకట్టించి ఇవ్వాలని, గృహలక్ష్మీ పథకంలో వికలాంగులకు ఇల్లు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపరినత సోమయ్య, గుడిసెల కమిటీ శాఖ కార్యదర్శి తాటికాయల రేణుక అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని సాగరం క్రాస్ వద్ద వికలాంగుల మోడల్ కాలనీలో సీపీఎం పార్టీ గుడిసెల కమిటీ శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వికలాంగుల కాలనీలో నీరులేక గుడిసెవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియచేశారు. గుడిసెవాసులకు మిషన్ భగీరథ పథకం ద్వారా నీరు అందించాలనే డిమాండ్ చేశారు. వికలాంగుల కాళ్లు రోడ్డులేక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వికలాంగుల కాలనీలో రోడ్డు నిర్మించాలని తెలియచేశారు. వీధిలైట్లు లేక వికలాంగులు చీకట్లో మగ్గుతున్నారని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగుల కాలనీలో డబుల్‌బెడ్ రూం ఇండ్లు నిర్మించి వికలాంగుల మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలని అన్నారు.

# మంట కలుస్తున్న మానవత్వం

## - నిర్వీర్యం అవుతున్న కుటుంబ వ్యవస్థ -ఆదరణ కోల్పోతున్న వృద్ధులు

ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 03

ఏడు పదుల వయస్సులో పొట్ట కూటికోసం భిక్షాటన చేస్తూ వారం రోజుల క్రితం కలకోట గ్రామానికి వచ్చి ఇందిరమ్మ సెంటర్ దగ్గర పాత పంచాయతీ ఆఫీసులో నిద్ర పోతున్న మేకల వెంకటేశ్వర్లు (70) ఆదివారం తెల్లవారు జామున మృతి చెందారు. పంచాయతీ సిబ్బంది ద్వారా సమాచారం తెలుసుకున్న పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్ పంచాయతీ కార్యదర్శి బి.లక్ష్మికి తెలియజేశారు. ఆమె వచ్చి వివరాలు సేకరించారు. వృద్ధుడు గుంటూరు జిల్లా మాచర్ల గ్రామానికి చెందిన మేకల వెంకటేశ్వర్లు యానాది



కులస్తునిగా నిర్ధారించారు. కుటుంబ ఆదరణకు దూరమై భిక్షాటన చేస్తూ కలకోటలో మృతి చెందినట్టు గుర్తించారు. అతని మరణ వార్తను చరవాణి ద్వారా కుమారుడికి సమాచారం అందించగా తనకు చార్జీకి డబ్బులు లేవని ముఖం చాటేశాడు. స్థానిక ఆర్టీసి డ్రైవర్ హిమాం సాహెబ్ స్పందించి వృద్ధుని మృతదేహాన్ని తరలించడంలో సహాయం అందించారు. సర్పంచ్ యంగల దయామణి, పోలీసు సిబ్బంది, ఆర్కె పౌండేషన్ వారికి సమాచారం అందించగా వారు మృతదేహాన్ని మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సర్పంచ్ దయామణి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఎస్ఐ సాయికుమార్, ఎఎస్ఐలు ఆశీర్వాదం, నాగరాజు, పంచాయతీ సిబ్బంది బాబు, కిరణ్, వెంకటేశ్వర్లు, చందు పాల్గొన్నారు.

# ప్రజల నడ్డి విరుస్తున్న నిత్యావసర ధరలు: పొన్నం

ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 03

విపరీతంగా పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజల నడ్డి విరుస్తున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ఈనెల 1 నుంచి 7 వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమర వీరుల భవనంలో ఆదివారం సిపిఎం మండల నాయకుల బంధం శ్రీనివాసరావు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగాయని, సాధారణ ప్రజల నడ్డి విరిచే విధంగా ఉన్నాయని, పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగాయన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. హామీల అమలు కోసం వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర కమిటీపిలుపులో భాగంగా వారం పాటు జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు చింతల చెరువు



కోటేశ్వరరావు, మాజీ ఎంపిపి కొమ్ము శ్రీనివాసరావు, చిట్టిమోదు నాగేశ్వరరావు, తుళ్లూరు రమేష్, దొప్ప కొరివి వీరభద్రం, కిలారు సురేష్, గుగులోతు పంతులు, నిమ్మల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# పాతబందెల దొడ్డి స్థలంలోఅంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 03

మండలంలోని గోవిందాపురంలో అఖిల పక్ష సమావేశం ఆదివారం జరిగింది. సభ్యులు జెట్టం కిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం నాయకులు మాదినేని వీరభద్రం, కారంగుల చంద్రయ్య మాట్లాడుతూ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. తమ పార్టీ మద్దతుగా ఉంటుందని తెలిపారు. గ్రామకంఠం భూమిలో విగ్రహం ఏర్పాటుకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. ప్రభుత్వ కంఠ భూమిలో విగ్రహం ఏర్పాటుకు తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. స్థలం ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేసినప్పటికి ఎటువంటి స్పందన లేదని, ఆర్ఐ, సర్వేయర్ సర్వే చేయడానికి వచ్చి చేయకుండా పోవడం దారుణమైన విషయం అన్నారు. తక్షణమై ఉన్నతాధికారులకు



కలుగజేసుకుని సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ మధిర నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గంధం పుల్లయ్య మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు అవమానం జరిగితే సహించేది లేదన్నారు. గ్రామకంఠ భూమిని కేటాయించాలన్నారు. కుల వివక్షత పోరాట సమితి మండల నాయకులు మంద సత్యానందం మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం జరిగే ఉద్యమంలో అందరూ ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు ముత్తారపు సందీప్, గడ్డిపర్తి నరేష్, మంద సతీష్, ఏసుపోగు సురేష్, కులపెద్దలు ఇరుగు రమేష్, మల్లేష్, రాజకుమార్, వల్లరాజ్, కొరివి ఆదాం, రవి పాపయ్య, పాపగంటి రఘు, ఆదూరి ప్రేమ కుమార్, మంద సందీప్, కొమ్ము కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**మేఘశ్రీ ఆస్పత్రి వైద్యులు టి.పవన్‌కుమార్**

ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 03

బిపి, షుగర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని మేఘశ్రీ ఆస్పత్రి వైద్యులు టి.పవన్‌కుమార్ కోరారు. తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ప్రతినెల మొదటి ఆదివారం నిర్వహించే బిపి, షుగర్ ప్రత్యేక వైద్య క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఆస్పత్రి వైద్యులు టి.పవన్ కుమార్ మాట్లాడుతూ బిపి, షుగర్ ఉన్న వారు తప్పని సరిగా మూడు నెలలకు ఒకసారి, అనారోగ్యంతో ఉన్న వారు



నెలకు ఒకసారి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బత్తినేని చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో నిర్వహించే బిపి, షుగర్ క్యాంపు పేదలకు ఓ వరమన్నారు. ఈ క్యాంపును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ. 100కే నిపుణులైన వైద్యులు పరీక్షించి నెలకు సరిపడా నాణ్యమైన మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సామాజిక సేవా దృక్పథంతో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ క్యాంపును నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ట్రస్టు సభ్యులు తూము రోషన్ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, యంగల గిరి, క్యాంపుసహాకులుఇవాంజలిన్ పాల్గొన్నారు.




## రూ.8.74లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### -సెగ్మెంట్‌లో నేటికి కోట్లరూపాయల ఆర్థిక చేయూత



మధిర,సెప్టెంబర్3(ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ పరిధిలోని పేదవర్గాల ప్రజలకు వైద్యసేవల నిమిత్తం ప్రభుత్వం సిఎం సహాయనిధినుండి ఇప్పటివరకు కోట్ల రూపాయలను అందించడం జరిగిందని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ తెలిపారు. ఆదివారం మధిరలోని పార్టీ కార్యాలయంలో మధిరటౌన్,రూరల్,ఎర్రుపాలెం మండలాలకు చెందిన 27మంది లబ్దిదారులకు రూ.8.74లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీచేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించడంతో పాటు ప్రత్యేక పరిస్థితుల్లో ఇతరత్రా వైద్యసేవలను పొందిన క్రమంలో వారికి ఆర్థిక చేయూతను అందించడం ద్వారా ప్రభుత్వం, సిఎం కెసిఆర్ భరోసాను కల్పిస్తున్నారన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమాన్ని కోరుకునే బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మధిర,ఎర్రుపాలెం మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేటి ధర్నా ను విజయవంతం చేయండి :తెదేపా

మధిర,సెప్టెంబర్3(ప్రభాతవార్త

'బిఆర్ఎస్‌పార్టీ ప్రభుత్వ హామీలు-వైఫల్యాలపై' హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని తెలుగుదేశంపార్టీ ఖమ్మంపార్లమెంటరీకన్వీనర్ డా.వాసిరెడ్డిరామనాథం పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ప్రభుత్వ పనితీరుపై వివిధ దశల్లో నిరసనలు వ్యక్తంచేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పదేళ్ళుగా పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను విస్మరించడంతో పాటు ప్రజల అవసరాలు వచ్చినప్పుడు మాయ,గారడి మాటలతో మభ్యపెడుతూ అవసరం తీరిన తరువాత ఇచ్చిన హామీలు,వాగ్దానాలను విస్మరించడం సిఎం కెసిఆర్‌కు పరిపాటిగా మారిందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు అభూతకల్పనలతో కూడిన హామీలను ఇచ్చేందుకు మరోమారు ప్రజలను మభ్యపెట్టేందుకు కెసిఆర్ సిద్ధమయ్యారన్నారు.

## జాతీయ రహదారిపై అవగాహన



ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 03

మండలంలోని తూటికుంట్లలో నాగపూర్ నుంచి అమరావతి నేషనల్ హైవేకు సంబంధించి తాసీల్దార్, నేషనల్ హైవే అధికారులు ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా సిపిఎం నాయకులు పాపినేని రామనర్సయ్య మాట్లాడుతూ విలువైన భూములు ఇచ్చేందుకు తాము సిద్దంగా లేమని, ఈ భూమి కింద మరో భూమి ఇవ్వాలని లేకపోతే సరైన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సరైన నష్టపరిహారం ఇవ్వకుండా నేషనల్ హైవే అధికారులు ఎట్టి పరిస్థితుల్లో తమ భూముల్లోకి రావద్దని గ్రామస్తులు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కంకణాల సౌభాగ్యం, తూటికుంట్ల సర్పంచ్ నోముల వెంకట నర్సమ్మ, గ్రామ నాయకులు తుల్లూరి లక్ష్మి నర్సయ్య, మండల నాయకులు వేమూరి ప్రసాద్, టిడిపి నాయకులు వెంకటయ్య, హైవే బాధిత రైతులు పాల్గొన్నారు.




# ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్

**- అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి : కామేష్**

*పాల్వంచ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:* తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలన నయవంచన మోసం, దగాతోనే సాగుతుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని రాజాపురం, యానంబైలు, సత్యనారాయణపురం ఆయా వాడల్లో బీఎస్పీ జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా యర్రంశెట్టి రాజేశ్వరి ఆధ్వర్యంలో కామేష్ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నో పోరాటాలు, ఆత్మ బలిదానాలు, త్యాగాలతో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో రాక్షసపాలన, సాగుతుందని అన్నారు. ఇదే పరంపరం కొనసాగిస్తూ మరోమారు ప్రజలను వంచించేందుకు కుయుక్తులు, పన్నాగాలతో మళ్లీ వస్తున్నారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని అన్నారు. అభివృద్ధి అంటే ప్రజలకు చేరువ కావాలని, కానీ బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి నిధులు అధికార పార్టీ నాయకుల జేబుల్లోకి వెళ్తున్నాయన్నారు. ప్రజలను వంచించడం, వంచన మీదనే పదవులను



వెలగబెట్టడం బీఆర్ఎస్ పార్టీ మూల సిద్ధాంతమని ఆక్షేపించారు. కొత్తగూడెంలో జరిగే ప్రతీ అభివృద్ధి పనుల్లో పెద్ద ఎత్తున కమీషన్లను దండుకోవడం వల్ల పనులు తీరుర మొత్తం అవినీ తి, కుంభకోణాలతో నిండిపోయిందని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఆయన అనుచర వర్గం చేస్తున్న అరాచకాలకు త్వరలోనే చరమగీతం పాడుతామని స్పష్టం చేశారు. తోట వెంకన్న, మహ్మద్ ముంతాజ్, కాకటి శైలజ, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాలు

*పాల్వంచ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణ పరిధిలోని గాంధీనగర్ 5వ వార్డులోని 1951వ సంవత్సరంలో పెద్దపాట చెట్టు కింద వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో నెల రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ముత్యాలమ్మ తల్లికి పంచామృతాభిషేకం, లలితా సహస్రనామం, త్రిషతి, ఖడ్గమాల, కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా ఆలయ ప్రాంగణంతో ఉన్న పెద్దపాల చెట్టుకి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసంలో మూడవ ఆదివారం కావడంతో భక్తులు బోనాలు ఎత్తుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి పొంగలి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి గడ్డం భాస్కర్‌దాస్ ఆధ్వర్యంలో శ్రావణమాస పూజలు ఘనంగా చేశారు. ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వరరావు, కేసుపాక వెంకటేశ్వర్లు, రాంబాయమ్మ, వట్టికోట రమేష్ దంపతులు, సుధాకర్ దంపతులు, చింతలచెర్వు రాంమూర్తి దంపతులు, భాస్కర్ దంపతులు పాల్గొన్నారు.

## వలస కూలీలకు నిత్యావసరాలు పంపిణీ

*సుజాతనగర్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:*




మండలంలోని వేపలగడ్డ గ్రామంలో ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెల్లోషిప్ జిల్లా స్థాపన దినోత్సవం సందర్భంగా వలస కూలీలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కేక్ కట్ చేశారు. ఎస్‌జీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాసీం, బ్రహ్మం, సీనియర్ ప్రతినిధులు రామకృష్ణ, నజీర్ అహ్మద్, డింపుల్ శర్మ, జ్యోతిరాణి, నసీం పాషా, ఉమా, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి లయన్స్‌క్లబ్ ఆర్థికసాయం

*ములకలపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :* ములకలపల్లి మండలం చాపరాలపల్లి పంచాయతీ కుమ్మరిపాడుకు చెందిన కుంజా సీతమ్మ ఇటీవల వరదల్లో కుమ్మరిపాడు వాగులో కొట్టుకుపోయి మృతిచెందడంతో బాధిత కుటుంబసభ్యులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని అధ్యక్షుడు కేదారేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం రూ.1000 ఆర్థికసాయంతో పాటు రూ.2500 విలువైన బియ్యం, నిత్యావసరాలు అందించారు. ఈ సందర్భంగా కేదారేశ్వరరావు మాట్లాడుతూ బాధితులు, నిరాశ్రయులకు క్లబ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రేపాక ప్రసాదరావు, క్లబ్ కోశాధికారి ఎండి.రంజాన్, క్లబ్ సభ్యులు కుంజా జగన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో వర్షం

**- రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం**

*జూలూరుపాడు, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:*



మండలంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. గత 20 రోజులుగా రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. మిర్చి తోటలు వేసేందుకు నాటిన మొక్కలను కాపాడుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఒక పక్క వర్షం లేక పోగా మరో పక్క ఎండలు అధికంగా ఉండటంతో నాటిన మిర్చి మొక్కలు వడపడుతుండటంతో విద్యుత్ మోటార్లతో పైపుల ద్వారా తడులు పెట్టారు. అయినా కానీ పంట ఆశించిన మేర కనపడటం లేదు. దీంతో ఆదివారం కురిసిన వర్షం తమ పంటలకు జీవం పోసినట్లు అయిందని రైతులు ఊరట చెందుతున్నారు.

## ఓటర్ల నిరీక్షణ

*పాల్వంచ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:* పోలింగ్ బూత్‌ల వద్ద అంగన్‌వాడీ టీచర్లకు, బీఎల్‌వో క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే కొంత మంది అంగన్‌వాడీ టీచర్లు తమకు కేటాయించిన పోలింగ్ బూత్‌ల వద్ద లేకపోవడంతో ఓటర్లు అక్కడికి వచ్చి నిరాశతో వెనుదిరిగారు. కొంత మంది అయితే గంటల తరబడి నిరీక్షించినా కానీ ఎవరూ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పడ్డారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువైందని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు.



## నవత వెంకటేశ్వరరావు అంతిమయాత్రలో పాల్గొన్న కోనేరు చిన్ని

*పాల్వంచ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణ ప్రముఖ వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు, పాల్వంచ కళాకారుల గౌరవాధ్యక్షుడు నవత వెంకటేశ్వరరావు అంతిమయాత్ర ఆదివారం జరిగింది. ఈ అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీఆర్ఎస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, పాల్వంచ కొత్తగూడెం వైద్యుల బృందం, మెడికల్ డ్రగ్స్ అసోసియేషన్ నాయకులు శ్రీను, భాను, వర్తక సంఘం కన్వీనర్ ప్రకాష్, పెద్దమ్మగుడి ఆలయ కమిటీ అధ్యక్షుడు మహిపతి రామలింగం, ప్రముఖ వైద్యులు వాసిరెడ్డి రమేష్‌బాబు, డాక్టర్ వెంకటరావు, డాక్టర్ సూర్యదేవర రాంమోహన్‌రావు, డాక్టర్ బుచ్చయ్య, డాక్టర్ నాగరాజులు పాల్గొన్నారు. కళాకారులు డప్పు వాయిద్యాలు, బ్యాండ్ మేళాల నడుమ అభిమానుల జోహార్ నాదెండ్ల వెంకటేశ్వరరావు అంతిమయాత్ర కొనసాగింది.

## నలుగురు మట్కా రాయుళ్ల అరెస్టు

*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:* కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేదరబస్తీ ఏరియాలో ఆన్‌లైన్ మట్కా ఆడుతున్న నలుగురిని ఆదివారం సాయంత్రం అరెస్టు చేశారు. త్రీటౌన్ సీఐ మురళి ఆదేశాల మేరకు సిబ్బంది నమ్మదగిన సమాచారంతో మట్కా ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద మట్కా స్లిప్పులతో పాటు 3460 నగదును నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇదనదరు దినేష్‌రెడ్డి, సోమయ్య పరారీలో ఉన్నారు. పోలీసులకు చిక్కిన వారిలో మేదరబస్తీకి చెందిన రాచవుల రాజు, ఐరన్‌షాప్, మునిస్వావి (మేషన్ మేస్త్రీ), కూలీ పని చేసుకునే అజ్మీరా రమేష్, న్యూ గొల్లగూడెం ప్రాంతానికి చెందిన హోటల్ వర్కర్ సయ్యద్ అప్జల్ ఉన్నారు. పట్టుబడిన నలుగురిపై కేసులు నమోదు చేసి పరారీలో ఉన్న వారి కోసం విచారిస్తున్నట్లు సీఐ తెలిపారు.



# రాష్ట్రవ్యాప్త సమ్మెలో టీచర్లు, హెల్పర్లు అందరూ పాల్గొనాలి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



ఈ నెల 11వ తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త సమ్మెలో టీచర్లు హెల్పర్లు, మినీ టీచర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అంగనవనఆడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు గోనె మణి, సీఐటీయూ యూనియన్ కార్యదర్శి జి.పద్మ పిలుపునిచ్చారు. సీఐటీయూ ఏఐటీయూసీ సన్నాహక సమావేశం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, టీచర్లు అందరూ ఐక్యంగా పనిచేయాలని ఈ ప్రభుత్వం అంగన్‌వాడీలకు అనేక పనిభారాలు నోటు బానిసల్లాగా పనిచేసుకుంటున్నారు తప్ప వేతనాలు పెంచడానికి కనీస సౌకర్యాలు కల్పించడం కానీ ఈ ప్రభుత్వానికి చేతులు రావడం లేదని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరాటి ప్రసాద్, టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు పాల్గొన్నారు.




## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ డే

కొత్తగూడెం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



ఈ నెల 4వ తేదీ సోమవారం నాడు కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని, ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభం అవుతుందని అన్నారు.

## నవతకు నివాళులర్పించిన కొత్వాల

పాల్వంచ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



ప్రముఖ వ్యాపారవేత్త, పాల్వంచ పట్టణ ప్రముఖ వ్యాపారి నాదెండ్ల వెంకటేశ్వరరావు (నవత) ఆకస్మిక మృతి పట్ల డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. ఆదివారం పాల్వంచలోని దమ్మపేట సెంటర్‌లో ఉన్న నవత స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన భార్య, కుమార్తె, అల్లుడు డాక్టర్ బిక్కసాని సుధాకర్‌రావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొత్వాలతో పాటు కందుకూరి రాము, దారా చిరంజీవిలు నివాళులర్పించారు.

## చింతలపాడులో పశువైద్యశిబిరం

ములకలపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :



మండల పరిధిలోని చింతలపాడు గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి ఆధ్వర్యంలో గోపాలమిత్రల ద్వారా వైద్యులు పి.రామకృష్ణ పర్యవేక్షణలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించి చికిత్సలు చేశారు. దూడల ర్యాల నిర్వహించారు. 39 పశువులకు, 27 దూడలకు చికిత్సలు అందించి రైతులకు వాటిని చూడి కట్టించే విషయంలో సలహాలు, సూచనలు చేశారు. అసిస్టెంట్ సూపర్‌వైజర్ రాజేంద్రప్రసాద్, గోపాలమిత్ర సతీష్, నరేష్, వీఏ బన్సీలాల్ పాల్గొన్నారు.

## నవత అంతిమయాత్రలో ప్రముఖులు

పాల్వంచ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



వర్తక సంఘం పాల్వంచ మాజీ గౌరవ అధ్యక్షుడు నాదెండ్ల వెంకటేశ్వరరావు (నవత) అంతిమ యాత్ర ఆదివారం పాల్వంచలో జరిగింది. ఈ అంతిమ యాత్రలో పట్టణ ప్రముఖులు పా ల్గొని నివాళుల ర్పించారు. పాల్వంచలో భద్రాచలం రోడ్ మీదుగా కిన్నెరసాని రోడ్ మీదుగా డాక్టర్స్ వీధి నుంచి మార్కెట్ ఏరియా గుండా అంతిమయాత్రత కొనసాగింది. ఈ అంతిమయాత్రలో ప్రముఖులు పాల్గొని ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## గుండెపుడిలో గ్రామ దేవతలకు జలాభిషేకం

జూలూరుపాడు, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో శ్రావణమాసం మూడవ ఆదివారాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు గ్రామ దేవత, బొడ్రాయి (నాభి శిల)కు జలాభిషేకం చేశారు. నీళ్ల బిందెలతో పురవీధుల్లో ఊరేగింపు జరిపి గ్రామ దేవతకు జలాభిషేకంతో పాటు బోనాలు సమర్పించారు. పాడిపంటలు పశువులు చల్లగా ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు పంటలు పండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తూము కోటయ్య, సర్పంచ్ నరసింహారావు, పొన్నెకంటి వెంకటయ్య, దుద్దుకూరు సుమంత్, వేల్పుల గోపాలకృష్ణ, కంచర్ల శేఖర్, కల్యాణపు నరేష్, ఎల్లంకి తిరుపతిరావు, డొప్ప సత్యం,



దుద్దుకూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న పోస్టర్ తయారీ పోటీలు : డీఈవో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:

జిల్లాలోని అన్ని ప్రభుత్వ లోకల్ బాడీ, కేజీబీవీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ నెల 8వ తేదీన కొత్తగూడెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించబడతాయని డీఈవో సోమశేఖర శర్మ తెలిపారు. ఈ పోటీల్లో జిల్లాలోని 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొనవచ్చని చెప్పారు. "అంతర్జాలము, ఎలక్ట్రానిక్ పరికరాల సమర్ధవంతమైన వినియోగం, పునర్వినియోగం, తిరస్కరణ, పునరుత్పాదన" అనే అంశాలపై ఏదో ఒక అంశానికి సంబంధించి పిల్లలు ఒక పోస్టర్ తయారు చేయాల్సి ఉంటుందని, పోస్టర్ తయారీకై కావాల్సిన చార్టులు రంగులు ఇతర సామాగ్రి పిల్లలే తెచ్చుకోవాలని, పోటీలో పాలొనగనే విద్యార్థులు వారి పాఠశాలల ద్వారా ఈ నెల 6వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు.

## ఉద్యమాలను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి పతనం తప్పదు

కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు, సెకండ్ ఏఎన్ఎంలు, 104 అంబులెన్స్ సిబ్బంది నిరవదిక సమ్మె పోరాటం చేస్తుంటే ప్రభుత్వం కండ్లుండి చూడలేని దుస్థితిలో ఉందని, మొద్దు నిద్ర పోతున్న ప్రభుత్వాన్ని ఉద్యమాల ద్వారా తట్టి లేపుతామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్ అన్నారు. నిరవదిక సమ్మెలో పాల్గొంటున్న మూడు విభాగాల ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నాచౌక్ ఏర్పాటు చేసిన నిరసన శిబిరాల్లో ఆదివారం నల్లరిబ్బన్లను ధరించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నరాటి ప్రసాద్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఉద్యమాలను నిర్లక్ష్యం చేస్తోందని, సమ్మె నివారణకు పరిష్కార మార్గాలను అన్వేషించకుండా బెదిరింపులకు సమ్మెలను విచ్చిన్నం చేసే చర్యలను పూనుకుంటోందని, కేసీఆర్ పాలనలో ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సంతోషంగా లేడని, నామ మాత్రపు వేతనాలను చెల్లిస్తూ పబ్బం గడుపుకుంటున్నాడని విమర్శించారు. వెంటనే వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సింధు, జోగా లక్ష్మీ, సత్తిబాబు, సుదర్శన్, నాగమణి, వీరన్న, పార్వతి, మాధవి, సజ్జు బేగం, ప్రియాంక, పార్వతి పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సై సాయికిషోర్‌రెడ్డి

ములకలపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :



కొత్తగూడెం కోర్టులో 9వ తేదీన జరిగే లోక్ అదాలత్ లో వాహనదారులు, ప్రజలు పాల్గొని సద్వి నియోగం చేసుకోవాలని బూర్గంపహాడ్ ఎస్సై సాయికిషోర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. లోక్‌అదాలత్‌లో రాజీపడే కేసుల్లో రాజీపడవచ్చని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో తక్కువగా రూ.1000 నుంచి రూ.1500లోపు ఫైన్ వేయబడుతుందని, 1 నుంచి 9వ తేదీలోపు కోర్టుకు ఎప్పుడైనా వెళ్లి ఫైన్ కట్టవచ్చని, అంతేకాకుండా కోర్టులో పెండింగ్‌లో ఉన్న అన్నిరకాల రాజీపడదగిన క్రిమినల్, చెక్‌బౌన్స్, మోటారు వాహన ప్రమాద పరిహార, లేబర్, సివిల్ కేసులు, కోర్టుల వరకు వెళ్లని రాజీపడదగిన ముందస్తు తగాదాలు వంటివి లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని, వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.

# తాళిబొట్టు తాకట్టు పెట్టి



వడ్డీలకు అప్పులు తెచ్చి....
అక్కడా ఇక్కడా పోగేసి
దళారుల చేతుల్లో పోసి..
దగాపడ్డామనే విషయం తెలిసి
ఏంచేయాలో దిక్కుతోచని పరిస్థితి
దళితబంధులో భారీఅవినీతి
లబ్దిదారుల్లో ఆందోళన, అలజడి
చేతివాటంలో వీరత్వం....
ఎన్నికలవేళ ఇరుకుంటున్న హస్తం

**నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయారు...గత ఎన్నికల్లో స్థానికతను సైతం పరిగణలోకి తీసుకోకుండా మంచోడని నమ్మి అధికారపార్టీని సైతం కాదని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిని ఇక్కడ ప్రజలు ఆదరించి గెలిపించారు.గెలిచాక హస్తంనేతలు సైతం అడ్డదారి పనులవైపే మొగ్గుచూపిన నేపథ్యంలో మంచితనం ముసుగులో వచ్చిన కాంగ్రెస్ పెద్దాయనకు ఎందుకు ఓటేసామా అనేభావన ప్రజల్లో నెలకొన్న పరిస్థితి వచ్చేసింది.రాబోయే ఎన్నికల్లో ఈపరిణామాలు హస్తం నేతలకు తలనొప్పిగా మారడం ఖాయమనే అభిప్రాయాలు కాంగ్రెస్ నేతల నుండి కూడా వ్యక్తంఅవుతున్నాయంటే అక్కడ హస్తం గెలుపుపైఅనుమానాలే ఉన్నాయి.**

ప్రభాతవార్త క్రైంబ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దళితబంధు ప్రతిపక్షానికి వరంలా మారిందనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రతిపక్షకాంగ్రెస్‌పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న భద్రాచలం నియోజకవర్గంలో దళితబంధు పేరుతో వివిధ మండలాల్లో హస్తంనేతలు చేసిన వసూళ్ళ పర్వం రాబోయే ఎన్నికల్లో ఆపార్టీకి శాపంలా మారబోతుందా..?అనే ప్రశ్నకు చాన్సెస్ ఉన్నాయనే భావనే స్వాక్షాత్తూ నియోజకవర్గంలోని కాంగ్రెస్ అభిమానులనుండే వ్యక్తంఅవుతోంది.ఇప్పటికే దళితబంధు అక్రమాలనే లక్ష్యంగా చేసుకొని ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా ప్రయోగించే దిశగా అధికారపార్టీ బాధితులగోడును వీడియోల రూపంలో సేకరించే పనిలో ఉండగా బాధితులు సైతం ఈవిషయంపై వసూళ్ళరాయుళ్ళను ప్రశ్నించేందుకు సిద్ధమౌతున్నారు.ఇప్పటికే అక్కడక్కడా కొందరు బాధితులు తమదగ్గర తీసుకున్న డబ్బులు మాటేంటంటూ మధ్యవర్తులపై ఒత్తిడితెస్తున్నారని సమాచారం.అయితే ఈ వ్యవహారంపై మూకుమ్మడిగా ప్రశ్నించేలా బాధితులను సిద్ధంచేసే పనిలో అధికారపార్టీ చాపక్రిందనీరులా నియోజకవర్గం వ్యాప్తంగా కసరత్తు చేస్తోంది.పైసలిచ్చిన దళితులకు ఇప్పట్లో దళితబంధు వచ్చేఅవకాశాలు లేవనే ప్రచారం తీవ్రతరం కావడంతో వారిలో సైతం ఆందోళన మొదలైంది..దీంతో బాధిత లబ్దిదారులు సైతం సమిష్టిగా ప్రశ్నించేందుకే మొగ్గుచూపుతున్నట్లుగా తెలుస్తోంది.

**అమానవీయం....**

దళితబంధు ఇప్పిస్తామనే పేరుతో నియోజకవర్గం వ్యాప్తంగా కొందరు హస్తం నేతలు చేసిన వసూళ్ళ రాజకీయం నియోజకవర్గం వ్యాప్తంగా చర్చనీయాంశంకావడంతో ప్రస్తుతం ఆపార్టీ పరిస్థతి అగమ్యగోచరంగా మారింది.ఎన్నికల దగ్గరకు రాగానే ఈ అంశం పార్టీ గెలుపోటములపై ప్రభావం చూపేఅవకాశాలు ఉంటాయనే వాదనలు కాంగ్రెస్ అభిమానులనుండే వస్తున్నాయి.అధికారపార్టీపై ఉన్న వ్యతిరేకతతోనే ఎక్కడనుండోవచ్చినా సరే పొదెంవీరయ్యను ఇక్కడి ప్రజలు ఆదరించిగెలిపిస్తే గెలిచాక తాముఅంతే అనేలా ప్రతిపక్షపార్టీకూడా వ్యవహరించడంతో ప్రజల్లో ఓ రకమైన వ్యతిరేక అభిప్రాయం కలిగేందుకు దోహదపడింది.పైగా దళితబంధు పేరుతో సాగిన వసూళ్ళ వ్యవహారం అమానవీయంగా ఉందనే విమర్శలు తీవ్రంగా ఉన్నాయి.

**పాపం తాళిబొట్లూ తాకట్టుపెట్టి...**

నియోజకవర్గం వ్యాప్తంగా వందలాది మందినుండి దళితబంధు పేరుతో సాగిన వసూళ్ళ వెనక అనేక హృదయవిదారకమైన అంశాలు వెలుగు చూస్తున్నాయి. ఈ పథకంద్వారా లబ్దిపొంది స్థిరపడాలి అనుకున్నవారి ఆశను ఆసరాగా చేసుకొని పాపాలకు ప్రతీకలుగా ఉన్న నేతలు కొందరు చేసిన కలెక్షన్లతీరు మానవతావిలువలకు మాయని మచ్చను తెచ్చాయి. ఈ పథకం పొందేందుకు వందలాదిమంది రకరకాల పద్దతుల్లో సొమ్ములు పోగేసి మధ్యదళారుల చేతుల్లో పోసారు.కొందరు తాళిబొట్లు తాకట్టు పెట్టారట...మరికొందరు వడ్డీలకు అప్పులు తెచ్చిమరీ ఇచ్చారట....ఇంకొందరు ఉన్న కొద్దోగొప్పో పొలాన్ని తనఖాపెట్టి సొమ్ములు తెచ్చారట...ఇలా అనేక ఇబ్బందుల నడుమ దళారులకు ఇచ్చిన సొమ్ములు అటేపోగా అసలు దళితబంధు ఇప్పట్లో వచ్చేఅవకాశంలేదనే ప్రచారంతో బాధిత లబ్దిదారుల్లో ఆందోళమొదలైంది.

**ప్రతిపక్షానికి పరీక్షే**

దళితబంధు వ్యవహారంలో ప్రస్తుతం ప్రతిపక్ష కాంగ్రెస్ ఎదుర్కొంటున్న పరిస్థితి ఆపార్టీకి ఓరకంగా పరీక్షే.అటు అధికారపక్షానికి ఇటు బాధిత లబ్దిదారులకు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి.ఎన్నికల సమయంలో ఇలాంటి అంశాలు వెలుగులోకి వస్తే పార్టీ విజయావకాశాలు కష్టంగా మారుతాయనే అభిప్రాయాలు సైతం వ్యక్తంఅవుతున్నాయి.మరి దీనిని ప్రతిపక్ష కాంగ్రెస్ ఎలా ఎదుర్కొంటుందో..



## మరింత అభివృద్ధి జరగాలంటే మళ్ళీ బీఆర్ఎస్ పార్టీనే గెలిపించండి

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరం 22వ డివిజన్ పార్శిబంధంలో రూ.10లక్షలతో నిర్మించనున్న బేడ బుడగ జంగాల వారి కమిటీ హాల్ పునరుద్ధరణ, అదనపు ఫ్లోర్ నిర్మాణ పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. సమాజంలో మంచి, చెడులు చెప్పి వారి క్షేమం కోరే వారు బుడగ జంగాలు అని అన్నారు. మీ సంక్షేమం కోసం ప్రతినిత్యం పని చేస్తానని అన్నారు. ఖమ్మం అభివృద్ధి మరింత జరగాలన్న, కొనసాగుతున్న పనులు ఆగకుండా పూర్తి కావాలన్న మళ్ళీ బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఖమ్మం నగరంలో వీడీఎఫ్ టెక్నాలజీతో సీసీ రోడ్స్ వేసుకున్నామని, ప్రతి డివిజన్‌లో ప్రతి గల్లీలో వేసుకున్నామని అన్నారు. పేద బలహీన వర్గాల తలలో నాలుకగా ఉన్న, ఇదే ఒరవడి కొనసాగుతుందన్నారు. అనంతరం మంత్రి పువ్వాడను గజమాల, టోపీతో బుడగ జంగాల నాయకులు అభిమానంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ పల్లా రోజ్ లీన, అమరబోయిన వెంకటేశ్వర్లు, అల్లం దుర్గారావు, సిరిగిరి కుల్లయి, అల్లం నర్సింహారావు, శిరిగిర లక్ష్మీపతి, కరుమయ్య, బత్తుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి

**-డాక్టర్ తెల్లం వెంకట్‌రావు**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**





భద్రాచలం ఏజెన్సీ అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఆదరించి, గెలిపించాలని భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామాలైన జిన్నెలగూడెం, చింతగుప్ప, సున్గనపురం, పైడిగూడెం, తోగూడెం, లింగాపురం తదితర గ్రామాలలో పర్యటించి, ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడారు. గిరిజనులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కారించి, పట్టాలు పంపిణీ చేశారని, అలాగే ఏజెన్సీలోని పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఆయన గుర్తు చేశారు. అబద్ధాపు వాగ్దానాలతో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రజ సమస్యలను గాలికి వదిలివేశారని ఆయన దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓటు వేసి కేసీఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, ఎంపీపీ రేసు లక్ష్మి, జెడ్పిటిసి తెల్లం సీతమ్మ, సర్పంచులు మట్ట వెంకటేశ్వరావు, సోడీ జ్యోతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ్రూ నరసింహారావు, రాజు, రమేష్, పాపారావు, మున్న పాల్గొన్నారు.

## అధికారులు, ఉద్యోగుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు

**- విజేతగా ఏరియా ఎస్అండ్‌పీసీ జట్టు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:** కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో ఉద్యోగులు, అధికారుల మధ్య ఆదివారం ఫ్రెండ్లీ క్రికెట్ కప్ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా ఏరియా వర్క్‌షాప్, జీకేవోసీ, జీఎం కార్యాలయం, ఆర్‌సీహెచ్‌పీ, పీవీకే 5 షాఫ్ట్, కేజీఎం ఏరియా ఎస్అండ్‌పీసీ, కార్పోరేట్ ఎస్అండ్‌పీసీ మొత్తం 6 టీములు పాల్గొన్నాయి. హోరాహోరీగా 10 ఓవర్ల నిడివితో జరిగిన మ్యాచ్‌లో ఆరు జట్లు తలపడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో ఏరియా వర్క్‌షాప్, కొత్తగూడెం ఏరియా ఎస్అండ్‌పీసీ జట్లు తలపడ్డాయి. ఎస్అండ్‌పీసీ జట్టు విజయం సాధించగా, ఏరియా వర్క్‌షాప్ జట్టు రన్నర్‌గా నిలిచింది. ముఖ్య అతిథులుగా సూపర్‌బజార్ ఎండీ పి.సామ్యూల్ సుధాకర్,ఎండీ రజాక్, మేనేజర్ పాలడుగు శ్రీనివాస్‌లు పాల్గొని విన్నర్, రన్నర్ జట్లకు కప్‌లను



అందించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ బాబు, అనీల్, రమాకాంత్, వీరన్న, అనంతరామయ్య, అనీల్ సాగర్, షాకీర్, ఎండీ సత్తార్‌పాషా, మోహన్‌రెడ్డి, నాగమోహన్, రవి, సోహెల్, సల్మాన్, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన పాస్టర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్03 :** ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పినపాక నియోజకవర్గంలోని ఏడుమండలాల పాస్టర్లు కలిసినట్లు ఆదివారం తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని, సీఎస్ఐ పాస్టర్లు చర్చిల్లో ఎదు ర్కొంటున్న పలు సమస్యలు ఎమ్మెల్యే రేగా దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.



# సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగరం 28వ డివిజన్ ప్రకాష్ నగర్ నందు రూ.90లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ నగర్ నుండి భారీ ర్యాలీ ప్రదర్శనతో వీధులలో ప్రజలను కలుస్తూ ముందుకు కదిలారు. మహిళలు అడుగడుగునా హారతులు పట్టి ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఖమ్మం త్రీ టౌన్ అంటే వెనుకబడిన ప్రాంతం అని, ముఖ్యంగా ప్రకాష్ నగర్ అంటే మరీ వెనుక బడిన ప్రాంతంగా చేసేవారని, కానీ నేడు త్రీ టౌన్‌ను ముందు వరుసలో నిలిపింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. ప్రతి డివిజన్‌లో దాదాపు 2.30 కిలో మీటర్ల మేర సీసీ డ్రైయిన్లు నిర్మాణం చేపట్టామని, త్వరలో ఆయా పనులు పూర్తి చేస్తామని చెప్పారు. మున్నేరుకు అదనంగా మారో రూ.700 కోట్లతో ఆర్‌సీసీ రెటైనింగ్ వాల్ నిర్మాణం చేస్తామని, రూ.30కోట్లతో మున్నేరుపై మరో మూడు చెక్ డ్యాంలు నిర్మాణం చేస్తామని అన్నారు. మున్నేరుపై రూ.180కోట్లతో నూతనంగా కేబుల్ బ్రిడ్జి మంజూరు చేసుకున్నామని, ఆయా పనులకు త్వరలోనే శంకుస్థాపన చేస్తామని చెప్పారు. మనం పట్టు బట్టి మళ్ళీ బిఆర్ఎస్‌ను గెలిపించాలని, ఖమ్మంలో నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. తద్వారా ఖమ్మంకు మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం వివిధ పార్టీల నుండి బీఆర్ఎసన పార్టీలో చేరిన గౌతమ్, టి.మహేష్, ఎస్‌కే పాషా, ఉపేందర్, పెద్దపల్లి నాగేశ్వరరావుతోపాటు పలువురికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ గజ్జెల లోక్ష్మ, మున్సిపల్ ఎంఈ కృష్ణలాల్, డిఈలు నవ్య జ్యోతి, స్వరూపారాణి, కోడి లింగయ్య, దడాల రఘు, ధనాల శ్రీకాంత్, కన్నం ప్రసన్న కృష్ణా, బిజెల్ల రాంమోహన్, పత్తిపాక రమేష్, యర్రా అప్పారావు, డి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.






## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి భోనాలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: నిజ శ్రావణమాసం మూడవ ఆదివారం సందర్భంగా శివశక్తుల ఆధ్వర్యంలో కళ్వోడ్డు ప్రాంతం నుండి మారెమ్మ గుడి రెడ్డి మల్ల ప్రాంతంలో ఉన్న ముత్యాలమ్మ గుడి వరకు అమ్మవారికి ఎంతో ఇష్టమైన నైవేద్యాన్ని భోనంగా వండుకొని మహిళలు బోనం ఎత్తుకొని డిజె సౌండ్‌తో, మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో, శివశక్తుల నృత్యాలతో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను స్వామి చౌదరి, వెంకీ స్వామి చౌదరి, నిత్య స్వామి, చిరు స్వామి, సతీష్, రజిని, జయమ్మ, మంగయయ్య, నవీన్, జ్యోతి, సిరి, తులసి తదితరులు పాల్గొన్నారు.

## 47వ డివిజన్‌లో ముత్యాలమ్మ భోనాల పండుగ





ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: స్థానిక 47వ డివిజన్‌లో శ్రావణ మాస సందర్భంగా ముత్యాలమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. సుమారు 200 మంది వరకు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాటేటి అరుణ నాగేశ్వరరావు, బిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్‌కుమార్, నాయకులు మాటేటి రామారావు, బైరోజు యాదగిరి, వీరా, మీరా, నవీన్, సతీష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన బంధు రూ.10లక్షలు ప్రకటించాలి: సిపిఐ

చర్ల ప్రభాతవార్త: చర్ల మండలంలోని మామిడిగూడెంలో ఇర్ప రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొని, మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు వెంటనే గిరిజన బంధు రూ.10లక్షలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ప్రభుత్వం గిరిజనులను చిన్న చూపు చూస్తుందని, గిరిజనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పేదరికంలో మగ్గిపోతున్న గిరిజనులకు గిరిజన బంధు రూ.10లక్షలు ప్రకటించాలని, గిరిజనులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూప పోతయ్య, సహాయ కార్యదర్శి కొంగూరి రాము, తెల్లం లక్ష్మీనారాయణ, లక్ష్మినర్సు, కారం సమ్మయ్య, కల్లూరి రామకృష్ణ, ఇర్ప రాంబాబు, ఇర్ప రాజబాబు, నాగరాజు, నర్సమ్మ, ముత్తయ్య, జోగయ్య, యర్రమ్మ, వెంకటోరావు, లక్ష్మి, పద్మ, రామయ్య, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన మంత్రి పువ్వాడ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 17వ డివిజన్‌లో ఆదివారం కార్పొరేటర్ ధనాల రాధ, నాయకులు ధనాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహిళలు ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. ఈ మేరకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని బోనం ఎత్తారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు. నగర ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలను అనుమతించపోవడాన్ని ఉపసంహరించుకోవాలి

**-పీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్**



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: భద్రాచలం పట్టణంలో ఉన్న హాస్టల్స్‌ని ఆదివారం సందర్శించి, ఈ సందర్భంగా పీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ.. విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాల్ని రానివద్దని ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, సర్కులర్లు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని అన్నారు. విద్యార్థి సంఘాలు హాస్టల్స్ స్కూల్‌లోకి వెళ్ళినప్పుడు వచ్చిన సమస్యలను ప్రభుత్వానికి అధికారులకు తెలియజేయడమే తప్పుగా భావిస్తున్న ప్రభుత్వం మొండి వైఖరిని నశించాలి అని ఆయన అన్నారు. విద్యార్థి సంఘాలు రాకుండా ఉంటాయి కానీ సమస్యలు అధికారులు పరిష్కారం చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. అధికారులు సమస్యలను పట్టించుకోవట్లేదని, సమస్యలు పరిష్కారం చేయడం లేదని, ఈ సమస్యల పరిష్కారం చేయాలంటే పోరాటం తప్పదని పీడీఎస్‌యు పిలుపునిచ్చిందని అన్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోకుండా ఎన్నికల సమయంలో ప్రభుత్వ తప్పుడు విధానాన్ని బయటకు వస్తాయని ముందే గమనించి సర్క్యులర్లు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇచ్చిన సర్కులర్‌ని వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఈ సమస్యలన్నిటి మీద పెద్ద ఎత్తున పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ నాయకులు పాయం ప్రవీణ్, కుంజా నవీన్, కొమరం ప్రసాద్, సోయం అనిల్, వరున సందీప్, సబ్కా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులు పుష్పంజలి సేవా కార్యక్రమంలో పాల్గొనండి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆవరణంలో అనుబంధ దేవాలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో శ్రావణ మాసం 5వ శుక్రవారాన్ని పురస్కరించుకుని ఈ నెల 15వ తేదీన సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు అమ్మవారికి పుష్పాంజలి సేవ (వివిధ రకముల పుష్పములతో అర్చన), విశేష భోగ నివేదన, మంత్రపుష్పం నిర్వహించబడునని దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.




## ఈనెల 5న జెడ్పీ సర్వసభ్య సమావేశం

కొత్తగూడెం, సెప్టెంబర్ 3 - (ప్రభాతవార్త):

ఈ నెల 5వ తేదీ మంగళవారం నాడు ఉదయం 10.30 గంటలకు జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అధ్యక్షతన స్థానిక జెడ్పీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు జెడ్పీ సీఈవో విద్యాలత తెలిపారు. గౌరవ జెడ్పీటీసీలు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, గౌరవ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, శాశ్వత ఆహ్వానితులు, సంబంధిత జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## 10న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సదస్సు

### -ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసుదన్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్03 :



ఈ నెల 10న ఇల్లందులో జరగనున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసుదన్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియాలో ఓబీ, బొగ్గు మూటా కార్మికుల జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ నెల 10న జరిగే రాష్ట్ర సదస్సులో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎండీ గౌస్, అశోక్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన డ్రైవర్ల నియామకాల్లో హైర్ బస్ డ్రైవర్లకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

### -గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్ పాషా

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్03 :

టీఎస్ఆర్టీసీ బస్సుల్లో నూతన డ్రైవర్ల నియామకాల్లో హైర్ బస్ డ్రైవర్లకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్‌పాషా అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆర్టీసీ మణుగూరు డిపో హైర్ బస్ డ్రైవర్ల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ హైర్ బస్సు డ్రైవర్లకు న్యాయం చేయాలన్నారు. తొలుత హైర్ బస్ డ్రైవర్లు ఐఎఫ్‌టీయూలో చేరడంతో వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, పెరుగుకుమార్, లక్కీ శివాజీ, గీత సందీప్‌రెడ్డి, జెట్టి నర్సింహారావు, ఎం సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ విప్ రేగా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్03 :




మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బూర్గంపాడు మండలంకు చెందిన కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర పార్టీలవారు 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు జడ్పీటీసీ శ్రీలత, మండల అధ్యక్షులు రమణారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు శ్రీనివాసరావు, జలగం జగదీష్, షేక్ అన్వర్, సరిపురం స్వప్న, గోనెల నాని, బర్ల పెదబాబు, బర్ల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలవెలుగుకు భోజనం ప్లేట్లు వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్03 :



మణుగూరు మండల సంతోష్‌నగర్ గ్రామంలోని బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు ఆదివారం సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి గుంటుపల్లి రాంబాబు అతని మిత్రుడు కాంట్రాక్టర్ దొమ్మేటి రవి ఇద్దరు కలిసి రూ. 10వేల విలువగల ప్లేట్లు వితరణగా అందజేశారు. ఎస్డీ నాసర్‌పాషా, గౌతమ్‌కృష్ణ, సుహాసినిదేవి, లలిత, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాదంతోనే ముందడుగు

### -మాజీ జడ్పీటిసి పోల్వంచ దుర్గ

మణుగూరు రూరల్, సెప్టెంబర్ 03 (ప్రభాతవార్త):



నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతోనే పినపాక నియోజక వర్గ ఇండిపెండెంట్ అభ్యర్థిగా ముందడుగు వేస్తున్నానని మణుగూరు మండల మాజీ జడ్పీటిసి పోల్వంచ దుర్గ అన్నారు. ఆదివారం లీలా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.. స్థానిక సమస్యలు పరిష్కారం కావాలన్న అభివృద్ధి శరవేగంగా జరగాలన్న, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా..స్థానికురాలుగా ఈ ప్రాంత బిడ్డకు అవకాశం కలిపిస్తే అందరికి నా న్యాయం జరుగుతుందన్నారు. పినపాక నియోజకవర్గంలో ఇప్పటి వరకు మహిళా ప్రాతినిధ్యం లేదని,ప్రజా ఉద్యమాల ద్వారాసేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజా సేవలో ఉన్న తనకు అవకాశం ఇవ్వాలని కోరారు.పేద,బడుగు బలహీన వర్గాలకు అధికార ఫలాలు అందించేందుకు కృషి చేస్తానని ప్రజా ఆశీర్వాదం కోరుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీనివాస్,ఇల్లందు ఇండిపెండెంట్ అభ్యర్థి ఉషారాణి,వినయ్,సామాజిక కార్యకర్త,అడ్వకేట్ కర్నెరవి,నగేష్, ఉపాధ్యాయులు, యువత పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

### -లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోండి

అశ్వాపురం,సెప్టెంబర్03,ప్రభాతవార్త.

మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ నందు ఈ నెల 9వరకు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నందున రాజీపడే కేసులను కక్షిదారులు పరిష్కరించుకోవాలని సీఐ రవీందర్ తెలిపారు.యాక్సిడెంట్ కేసులు,వివాహసంబంధ కేసులు,చీటింగ్ కేసులు,పిటి కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు వున్నవారు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు వున్నవారు అతితక్కువ ఫైన్‌తో 500నుండి 1000రూపాయల ఫైన్ చెల్లించి కేసు లేకుండా చేసుకోవచ్చని,ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గొడవలు వద్దు..రాజీలు ముద్దు

### -జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### -ఎస్సై శ్రీనివాస్

మణుగూరు క్రైమ్,సెప్టెంబర్ 03 (ప్రభాతవార్త):



రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 నుండి 9వ తేది సాయంత్రం 5గంటల వరకు జెఎఫ్‌సిఎం కోర్ట్ మణుగూరు నందు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ఎస్సై శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విభేదాలు అనేవి పెంచుకుంటే జీవిత కాలం కొనసాగుతాయని వాటికి సరైన సమాధానం రాజీ మార్గమే అన్నారు. మండల పరిధిలోని ప్రజలు రాజీ పడదగు కేసులు..కుటుంబ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు,వివాహ సంబంధించిన కేసులు,చీటింగ్ కేసులు,పిట్టి కేసులు ఇతర రాజీ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో రాజీకుదుర్చుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం జాతీయ లోక్ అదాలత్ కలిపిస్తోందన్నారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుపడ్డవారు కోర్టుకు వచ్చి తక్కువ మొత్తంలో ఫైన్‌తో కేసులను క్లోజ్ చేసుకోవచ్చునని తెలిపారు. లోక్ అదాలత్‌లో రాజీపడదగు కక్షిదారులు తమ కేసుల వివరాలను కోర్ట్ కానిస్టేబుల్‌ను సంప్రదించాలని..రాజీ కుదుర్చుకుని,కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని ఎస్సై శ్రీనివాస్ సూచించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేయాలి

అశ్వాపురం,సెప్టెంబర్03,ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు గడపగడపకు చేరవేయాలని పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన యువజన సమావేశంలో ఇటీవల మరణించిన యూత్ ఉపాధ్యక్షులు వెన్న రంజిత్‌కు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా అమరేందర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత రేగా గెలుపుకు ప్రతిఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపాల కృష్ణారెడ్డి, మేడవరపు సుధీర్,లంకెల రమేష్,ఎస్‌కె నయీమ్, మంగళగిరి రామకృష్ణ, జూపల్లి కిరణ్,యాకూబ్ అలీ,కన్నెబోయిన వెంకటేశ్వర్లు, నజీర్ షోను, మడిపల్లి రమేష్,గద్దల బాలకృష్ణ,కర్నపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ నూతన జిల్లా కమిటీ ప్రకటన

భూపాలపల్లి, సెప్టెంబర్03, (ప్రభాతవార్త

జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గంను జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి ఆదివారం విడుదల చేశారు. తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ మెంబర్ గండ్ర సత్యనారాయణరావు సూచనల మేరకు కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా గద్దె సమ్మిరెడ్డి, గంట్ల దేవేందర్‌రెడ్డి, మంచినీళ్ల దుర్గయ్య, గుడాల శ్రీనివాస్, అయిత రాజిరెడ్డి, ఒరం లక్ష్మయ్య, అంబాల శ్రీనివాస్, సూరం వీరేందర్, బలేరావు రామారావు, ప్రధాన కార్యదర్శులుగా కుంభం స్వప్నరెడ్డి, కామిడి శ్రీనివాసరెడ్డి, బుర్ర కొంరయ్య, ముకిరాల మదువంశీకృష్ణ, రావునేని రవీందర్, మంద రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, అధికార ప్రతినిధులుగా అజ్మీర జంపన్న, పసునూటి రాజేందర్, కార్యదర్శులుగా జాడి రాజయ్య, తూడి భాస్కర్‌రెడ్డి, ఏ సుధాకర్, అడిగ రాంమోహన్‌రావు, బానోత్ కిషన్‌నాయక్, ఒరుగంటి మొగిలి, చిలుకల రాజకోంరు, ముత్యాల రాజయ్య, బౌతు రాజేష్, కార్యవర్గ సభ్యులుగా కోసరి భాస్కర్, తులసి మహేష్, రూపేశ్వర్‌రావు, శ్రీనివాసరావు, దొడ్డి కిష్టయ్య, షేక్ హుస్సేన్, సూర్యనేని సంపత్‌రావు, ఎర్రబెల్లి రామేశ్వర్‌రావు, కట్టంగూరి రవీందర్‌రెడ్డి, కాల్వ రాంరెడ్డి, బండి తిరుపతిగౌడ్‌లను నియమించినట్లు వెల్లడించారు.

## బిల్డింగ్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి



*ఇల్లందు టౌన్ ప్రభాతవార్త:*
బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ అండ్ అథర్ వర్కర్స్ యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో ఈనెల 5న చలో హైదరాబాద్‌కు రావాలని సీఐటీయు జిల్లా నాయకులు అబ్దుల్ నబి, కూకట్ల శంకర్‌లు పిలుపునిచ్చారు. స్థానిక బిల్డింగ్ వర్కర్స్ అడ్డాలపై సంఘం అధ్యక్షులు కామ నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. వెల్ఫేర్ బోర్డు నిధులు 11 వందల కోట్లకు పైగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇతర అవసరాలకు వాడుకున్నారని, వాటిని తిరిగి చెల్లించకుండా వెల్ఫేర్ బోర్డును లేకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం భాగంగా ప్రధానమంత్రి తెచ్చిన వీశ్రం పథకాన్ని అమలు చేయాలని చూస్తున్నారని, కావున భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డును కాపాడుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో భవన నిర్మాణ కార్మికులకు మోటారు సైకిళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. కావున సీఐటీయు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న చలో హైదరాబాద్ కమిషనరేట్‌కు పిలుపునిచ్చారు. కావున కార్మికులు దరఖాస్తులు పూర్తి చేసుకొని, హైదరాబాద్ కార్మిక శాఖ మంత్రి చామకురి మల్లారెడ్డిని, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసి దరఖాస్తులు చేసుకొని, మన వెల్ఫేర్ బోర్డు నిధులు తిరిగి మన బోర్డు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహమూద్, కోటేశ్వరరావు, భద్రు, వెంకన్న, వీరస్వామి, సామ్యా నాయక్, పవన్, రాము, మహేష్, బాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియాలో పట్టా సాధించిన ఆణిముత్యం



*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :*
సమాజంలో ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు వివిధ పనులలో నిమగ్నమై తమ విద్యను దూరం చేసుకుంటున్నారని ఎంతో మంది విద్యార్థులకు ప్రతిభ ఉన్న ఆదిమట్టిలో కలిసిపోతుందని, కొంతమంది విద్యార్థులు మట్టిలో మాణిక్యంలాగా ఉన్నత శిఖరాలకు చేరకుంటారని, అలాంటి వ్యక్తి తిమ్మిడి నాగరాజు అని ఇల్లందు మాజీ శాసనబసభ్యులు గుమ్మడి నర్సయ్య అన్నారు. మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని కష్టపడి చదివి ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టా సాధించి ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ఆయన ఆదర్శంగా నిలిచిన ఆయనకు ఏర్పాటు చేసని సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని పేదరికం విద్యకు అడ్డం కాదని ఎంతమంది నిరుపేద విద్యార్థులు కష్టపడి ఎంత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయన కోరారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువు చదివించి మంచి ప్రయోజకుల్ని చేయాలని ఎంతో విలువ కలిగిన బంగారాన్ని సైతం కమ్మరి చేతుల్లో దెబ్బలు తిని ఒకే ఒక ఆభరణం తయారైనట్లు ఉపాధ్యాయులు నేర్పే విద్యలో ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్నప్పుడే మంచి విద్యార్థిగా తయారవుతాడని, అలాంటి వ్యక్తి తిమ్మిడి నాగరాజని వక్తలు అభిప్రాయపడ్డారు. అనంతరం తిమ్మిడి నాగరాజు తల్లిదండ్రులకు సన్మానించిన అనంతరం తిమ్మిడి నాగరాజు దంపతలుకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ జడ్పీటీసీ చంద్ర అరుణ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొపెసర్ డా॥ ఆమంచి నాగేశ్వరరావు, అడ్వకేట్ బిచ్చాల తిరుమల్‌రావు, రాజారం, సర్పంచ్ బాణాల మధుసూదన్‌రెడ్డి, బచ్చోడు తండా సర్పంచ్ బానోత్ బిక్షం నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, అడ్వకేట్ జిలకర చంద్రమౌళి, బహుజన న్యూస్ సీఈవో జిలకర కృష్ణకర్, రంజిత్‌కుమార్, మురళీకృష్ణ, మహేష్, సైదులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలి : ఇఫ్టూ



*ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త3:*
సింగరేణిలోని పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి ఇఫ్టూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్ షావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం 24 ఏరియా సివిల్ కార్యాలయం వద్ద నిర్వహించి సమావేశంలో అయన పాల్గొనిమాట్లాడుతూ, 2017 వేతనాలు పెరగలేదన్నారు. సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమీటి వేతనాలు ఇవ్వాలని, అన్ని రకాలసదుపాయలు కలిపించాలని, సీఎంపీఎఫ్ స్లీప్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదిఇలా ఉండగ కాంట్రాక్టు కార్మికులు ఎదుకుంటున్న సమస్య పరిష్కారం కోసం ఈ నెల 10ఎనిర్వహించే సదస్సును విజయవంత చేయాలని కార్మికులను కోరారు. ఈ సమావేశంలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు

## ప్రతి పంటలో గులాబి రంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు ఎంతో ఉపయోగకరం...

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :*
సుమారు 5సంవత్సరాలు నుండి తెలుగు రాష్ట్రాల్లో ప్రతి పంట సాగు చేసే రైతులు చీడపీడలు గులాబి రంగు పురుగుతో తీవ్రంగా నష్టం కలిగిస్తుంది. ప్రత పంటల్లో నాణ్యమైన ప్రతి పంట సాగు చేసేందుకు లూయిస్ డ్రేపస్ కంపెనీ ఎల్‌డిసి జాగృతి ప్రాజెక్టులో భాగంగా పత్తిలో గులాబి రంగు పురుగు నివారణకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో రైతులకు గులాబి రంగు పురు నివారణకు ప్రత్యేకంగా రైతులకు ఆహ్వానం కల్పించి నివారించేందుకు లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్డీసీ ప్రతినిధి చిట్టిమల్ల అఖిలేష్ మాట్లాడుతూ.... పత్తి సాగు చేసే రైతులు చీడపీడలతో గులాబీ రంగు పురుగుతో తెలంగాణ పత్తి పంట రైతులు నష్టపోతున్నారని ఎల్డీసీ కంపెనీ వారు ఎన్నో దేశాల్లో అవగాహన కల్పిస్తూ భారతదేశంలోని తెలుగు రాష్ట్రాల్లో కొన్ని జిల్లాలోనే ఈ అవగాహన కల్పించామని తద్వారా ప్రతి జిల్లాకి తెలియజేసే విధంగా రైతులను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. గులాబి రంగు పురుగు పత్తి సాగులో ఎంతో తీవ్రత చూపిస్తుందని ఆ వ్యాప్తి కలిగిన చోట పూర్తిగా పత్తి పంట నాశనం అవుతుందని, దానిని అధిగమించేందుకు ఎల్డిసి కంపెనీ వారు చేపట్టిన పంట సస్యరక్షణలో భాగంగా లింగాకర్షణ బుట్టలను పెట్టడం ద్వారా గులాబీ రంగు పురుగును అరికట్టొచ్చని వారు తెలిపారు. ప్రపంచ దేశాల్లో పత్తి పంటను సాగు చేసిన చైనా తర్వాత భారతదేశమైనని విస్తరణలో ఉన్న భూభాగంలో భారతదేశంలో పత్తి పంటను సాగు చేయగా తక్కువ విస్తరణలో ఉన్న చైనా తక్కువ పత్తి పంటను సాగు చేసి ఎక్కువ దిగుబడి సాధిస్తుందని ఆయన అన్నారు. దీనంతటికి కారణం సస్యరక్షణ చర్యలు చేపట్టకపోవడం కారణమని ఆయన వవరించారు. వచ్చిన పత్తి రైతులందరికీ ఉచితంగా లింగాకర్ష బుట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బేయర్ క్రాఫ్ సైన్స్ తెలంగాణ మేనేజర్ డి లక్ష్మీనారాయణ, ఎల్‌డీసీ ప్రతినిధి చిట్టిమల్లి అఖిలేష్, ఎల్‌డిసీ ఉపేందర్‌రెడ్డి, వాద్వాని ప్రతినిధి సైదా, రైతులు పసలాది ముత్తయ్య, ఎన్ వీరన్న, కంపాటి శేషయ్య, చామకూరి వెంకన్న, రాయల రాజా, కంపాటి శ్రీనివాసరావు, పులిగుజ్జు వెంకటస్వామి, పప్పుల సుధాకర్, ధనియాకుల వెంకటేశ్వర్లు, అంగిరేకుల బిక్షం పాల్గొన్నారు.

## వైభవంగా పోతురాజు పున:ప్రతిష్ట

*కోదాడ రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*
మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో ఆదివారం పోతురాజు పున:ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వడ్డెర, గిరిజన, సంచార జాతుల సంఘం జాతీయ అధ్యక్షుడు ఓర్సు వేళంగిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మాల సోదరులు ఏర్పాటు చేసిన పోతురాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాభివృద్ధి కోసం, సామాజిక సేవ, ఇలాంటి దైవ కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గుర్తు చేశారు. అంతే కాకుండా తనకు కోదాడ నుండి బిజెపి పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ ప్రకటిస్తే నల్లబండగూడెం గ్రామంలో పోతురాజు గుడిని అద్భుతంగా నిర్మించి తన భక్తిని చాటుకుంటానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం వేళంగిరాజు సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఇల్లెందు వార్త

## కాంగ్రెస్ పాలనలోనే ప్రజలు సుభిక్షంగా ఉంటారు : జేడ్పీచైర్మన్ కోరం



*ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త3:*
అన్ని వర్గాల ప్రజలు సుభిక్షింగ ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలోనే సాధ్యమైతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ ఛైర్మన్ కోరంకనకయ్య అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్ర ముగింపు కార్యక్రమం సందర్బంగ అయన చివరి రోజు ఆదివారం పట్టణంలోని 19వ వార్డులో పర్యటించారు. ఈ సందర్బంగ ప్రజలు ఎదుకుంటున్న సమస్యలను అడిగి తెలసుకున్నారు. ప్రధానంగ ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల భారాన్నిమోపాయాన్నారు. పెరిగిన ఇంధన, గ్యాస్ ధరలు పేద ప్రజలకు భారంగ మారాయన్నారు. పేద, బలహీన వర్గాలు సుబీక్షింగా ఉండాలంటే కాంగ్రెస్ పాలనతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఇంట్లో ఇద్దరు వృద్ధులకు రూ. 5వేల పించన్, ఇంటి నిర్మాణంకు రూ. 5లక్షల, రైతులకు రూ. 2లక్షల రుణ మాఫీ వంటి పథకాలు అమలు చేస్తామన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 19వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## 33శాతం రిజర్వేషన్ కల్పించాలి



*ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త3:*
గత కొంత కొన్ని ఏళ్ళుగా ఎన్నికల్లో 33శాతం రిజర్వేషన్ కలిపించాలని పోరాటం చేస్తున్న ఏ పాలక ప్రభుత్వం చోరవ చూపటం లేదని పీఒడబ్ల్యురాష్ట్ర నాయకురాలు బయ్య శారద ఆరోపించారు. శుక్రవారం వారి పార్టీ కార్యాయలంలో నిర్వహించిన సమావేశంలో అమె పాల్గొని మాట్లాడుతూ, అధికారంలోకి రాకముందు అన్ని పార్టీలు మహిళలకు ఎన్నికల్లో, రాజకీయ పదవుల్లో తగు నాయ్యం చేస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి రాగానే అ హామీనిపక్కన పెడుతున్నారన్నారు. ఎన్నికల సమీపించగానే అన్ని పార్టీలకు మహిళ రిజర్వేషన్ గుర్తుకు వస్తుందన్నారు. చట్ట సభల్లో కచ్చితంగ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కలిపించాలని డిమాండ్ చేశారు. ఇది ఇలా ఉండగ దేశంలో మహిళలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. రోజు ఏదో మూలన మహిళలపై దాడులు జరుగుతునే ఉన్నాయాన్నారు. రాములమ్మ, సుగుణ, కౌన్సిలర్ రేళ్ళ నాగలక్ష్మి, లాలమ్మ, కళావతి పాల్గొన్నారు.

## సామాజిక సేవలో కల్మెట్‌తండా వాసికి సేవారత్న జాతీయ అవార్డు

*పాలకవీడు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*
సామాజిక సేవా రంగంలో వివిధ రకాల సేవలందించినందుకు గాను కల్మెట్‌తండా వాసి కేలావత్ మధునాయక్‌కు సేవారత్న జాతీయ అవార్డును పుడమి సాహితి నల్లగొ ండ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం అ ందజేశారు. ముఖ్య అతిథులుగా భక్త రామదాసు పదవతరం వారసులు గిడుగు వెంకట నాగేశ్వరరావు, గిడుగు వెంకటరాంచార్యులు పాల్గొని ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్బంగా మధునాయక్ మాట్లాడుతూ ఈ అవార్డుతో మరింత భాధ్యత పెరిగిందన్నారు. సేవా కార్యక్రమాలకు సహకరించిన సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్క్యూలర్ జారీ చేసి ఇచ్చే తేదీలను ప్రకటించకుండా ఉండటంలో అంత్యమేమిటి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



11వ వేతన బకాయిలు మొట్ట మొదటి సారిగా కోల్ ఇండియా కార్మికులకు ఆగస్టు నెల వేతనం తోటి సెప్టెంబర్ 3వ తేదీన ఏరియర్స్ ఒకేసారి చెల్లించారని, సింగరేణి కార్మికులకు కోల్ ఇండియా మాదిరిగా ఇస్తామని సర్క్యూలర్ జారీ చేసిన, ఇచ్చే తేదీలను ప్రకటించకపోవడం, రెండు వాయిదాలలో ఇస్తామని ప్రకటించడం వెనుక రాజకీయ ఆంతర్యం ఏమిటనీ బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ప్రశ్నించారు. సింగరేణి యాజమాన్యం ఎత్తుగడలను కార్మికులు ఖండించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. వెంటనే సింగరేణి కార్మికులకు 23 నెలల ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## మాటలు మాని అభివృద్ధిపై చేతల్లో చూపెట్టాలి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధి అంటేనే ఇదేనేమోనని, 5వ ఇంక్లయిన్ మోరీని చూస్తే అర్థమవుతుందని, మాటలు మాని అభివృద్ధిని చేతల్లో చూపెట్టాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక్క రోజు వర్షానికే 5వ ఇంక్లయిన్ మోరీ వరదల్లో చిక్కి ఆర్టీసీ బస్సు కదలలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆరోపించారు. ప్రధాన మురికి కాలువల నిర్మాణం లేకపోవడం వల్ల వర్షం నీరు అంతా రోడ్డుపై నిలిచి, ఈ రోడ్డుపై వెళ్తున్న ప్రజలకు, వాహనదారులకు అనేక అవస్థలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు రామగుండం నియోజక వర్గంలో అభివృద్ధి కోసం ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే, అభివృద్ధి అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అభివృద్ధిపై ప్రకటనలు మాని చేతల్లో చూపెట్టాలని ఆయన హితవు పలికారు.

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

*కోదాడ రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో ఆదివారం జరిగిన ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాలు పండుగ మన సంస్కృతి సంప్రదాయాలకు చిహ్నాలని, ఆషాడం, శ్రావణ మాసాల్లో అంగరంగ వైభవంగా జరుపుకునే బోనాల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. గ్రామ దేవతలు ఎల్లప్పుడూ గ్రామాన్ని, గ్రామస్తులను చల్లగా చూస్తూ అంటు వ్యాధుల నుండి రక్షిస్తూ పంటలను పచ్చగా ఉండేలా చేస్తూ గ్రామాన్ని భూతప్రేతాల నుండి రక్షిస్తూ మనకు అండగా ఉండాలని ఆకాంక్షించారు.

## ప్రజా సంక్షేమాలను విస్మరించిన కేంద్ర, ర్త్రాష ప్రభుత్వాలు

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

మండలం శేరిగూడెంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం గ్రామశాఖ ఆద్వర్యంలో ఆదివారం గ్రామ పంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. గ్రామంలో ఇండ్లు లేని వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బిసి కుటుంబాలన్నింటికి రూ.లక్ష రుణం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుంటోజు శ్రీనివాసచారి, మండల కమిటీ సభ్యులు కె.భిక్షం, బద్దం మల్లారెడ్డి, తదితరులున్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలపై దశలవారీగా నిరసన



*దమ్మపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ఈనెల 5వ తేదీ నుండి జెఎసి ఆధ్వర్యంలో దశలవారీగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎఐటియుసి జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు పేర్కొన్నారు. ఆదివారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జెఎసి పిలుపు మేరకు 34రోజులు సమ్మె చేయగా ప్రభుత్వం డిమాండ్‌లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటికి ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఇందుకు గాను 5వ తేదీ నుండి నల్లబ్యాడ్జీలు పెట్టుకొని నిరసనలు తెలుపుతూ 10వ తేదీ నుండి 15వ తేదీ వరకూ వార్డు మెంబర్‌ల నుండి ఎమ్మెల్యేల వరకూ వినతిపత్రాలు ఇవ్వడం, ఇల్లు ముట్టడి కార్యక్రమాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంకుపాక ధర్మ, పందేటి చెన్నారావు, గొర్రెపాటి బసవయ్య, సహదేవుడు, వెంకటేశ్వరావు, రాంబాబు, అన్నవరం, ఉదయ్, నాగమణి, మండలంలోని 31 గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతంతో పాడి గేదె మృతి



*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*

విద్యుత్‌ఘాతానికి గుర్రై పాడి గేదె మృతిచెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామానికి చెందిన యారా నాగేశ్వరరావు(బాబు)కు చెందిన గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభానికి కింద గల వైర్‌లను తాకడంతో విద్యుత్‌షాక్‌కు గుర్రై అక్కడికక్కడే మృతిచెందింది.

## మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్

### ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం తనిఖీ



*దమ్మపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్, అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అదికారి పి రాంబాబు ఆదివారం మండలంలో పర్యటించారు. ఈ క్రమంలో మండలంలోని నాచారం, లింగాలపల్లి, జమేదారుబంజర, వడ్లగూడెం, అల్లిపల్లి, గణేష్‌పాడు, తొట్టిపంపు, రెడ్యాలపాడు గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకునే విధంగా చూడాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. అల్లిపల్లి గ్రామం వద్ద అంతరాష్ట్ర చెక్‌పోస్టు ఏర్పాటు చేయడం కోసం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ముజాహుద్దీన్, ఎంపిడిఓ నాగేశ్వరావు, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.






## అనారోగ్య బాలుడిని అక్కున చేర్చుకున్న పైడి సాయి



*దమ్మపేటరూరల్,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :*

సహాయం చేయాలనే మనసుంటే ప్రత్యేక రోజులే చూడనవసరం లేదని, ఎప్పుడైనా సహాయం చేయవచ్చునని మరొకసారి నిరూపించారు దమ్మపేట కు చెందిన బిఆర్ఎస్ యువనాయకుడు పైడి సాయికుమార్. ఆదివారం సెప్టెంబర్ 3 తన జన్మదినం కావడంతో మండలంలోని జమేదారు బంజర కు చెందిన నిరుపేద గిరిజన బాలుడికి పౌష్టికాహారం లోపంతో అంగవైకల్యం చోటుచేసుకుందని తెలుసుకొని తన సహచరులతో కలిసి ఆ గ్రామానికి చేరుకున్నారు.అంగవైకల్యం తో బాధపడుతున్న బాలుడికి దాదాపుగా 4వేల ఖరీదు చేసే బాధం పప్పు, జీడిపప్పు,పిస్తా పప్పు,పుచ్చపప్పు,ఖర్జురం,హార్లిక్స్, ఆపిల్,ద్రాక్ష వంటి పౌష్టికాహారాన్ని అందించారు. బాలుడి తల్లిదండ్రులు ఇర్పా ప్రసాద్, వెంకటలక్ష్మి లు తెలిపిన వివరాల ప్రకారం 8 సంవత్సరాల వయసుగల జీవన్ కుమార్ చిన్ననాటి నుండి పౌష్టికాహార లోపంతో కాళ్ళు, చేతులు పనిచేయక అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. కనీసం ఆహారం తీసుకోవడానికి గానీ, ఆ బాలుడు తన పనులు చేసుకోవడానికి కూడా శరీరం సహకంరించడంలేదన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే పైడి సాయికుమార్ స్పందించడం పట్ల బాలుడి తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. సాయికుమార్ తండ్రి పైడి వెంకటేశ్వరరావు కూడా గతంలో తన కుటుంబాన్ని పలు విదాలుగా ఆధుకున్నారని , పైడి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి ఇతరత్రా సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని, అలాగే ప్రతి నెలా పౌష్టికాహార ఖర్చులు తానే భరిస్తానని పైడి సాయికుమార్ భరోసా ఇచ్చారు. గ్రామస్థులందరూ పైడి సాయిని జన్మదిన శుభాకాంక్షలతో దీవించారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు ఆదివారం తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్ని ఫారాలు స్వీకరించింది అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రం పరిధిలో ఎన్ని డబూప్లికేట్ ఓటర్లు ఉన్నది, ఓటుకు ఫోన్ నెంబర్ ట్యాగ్ చేసింది, మొత్తం ఓటర్ల ఉన్నది పరిశీలించారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శన చేయాలని, ప్రజలకు ప్రత్యేక ఓటరు నమోదుపై ప్రచారం చేయాలని సూచించారు. బిఎల్‌ఓలు తీసుకుంటున్న దరఖాస్తులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేదాంతపురం ఆలయంలో శ్రావణ పూజలు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవాత్త:*

మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న అమ్మవారి ఆలయంలో ఆదివారం శ్రావణమాస ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, హారతులు, కుంకుమ పూజలు జరిపి హారుతులు నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

# వైరాలో జనసేన కార్యాలయం ప్రారంభం

**వైరా,సెప్టెంబర్03,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి వేమూరి శంకర్‌గౌడ్ జనసేన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి వేమూరి శంకర్‌గౌడ్, వైరా నియోజకవర్గ ఇంచార్జి సంపత్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైరా పట్టణంలో జనసేన నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర ఇంచార్జి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ అవినీతికి వ్యతిరేకంగా పోరాడే పార్టీ జనసేన పార్టీ అని, అలాంటి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని కోరారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని బోలోపేతం చేసి అన్ని



నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని అన్నారు. నిజాయితీ గల వ్యక్తులను ఎన్నుకోవాలని కోరారు. ఉస్మానియా యూనివర్శిటీలో తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన సంపత్‌నాయక్‌ను వైరా నియోజకవర్గం నుండి గెలిపించాలని కోరారు. జనసేన పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ పథకం క్రింద రూ.5లక్షలు చేయించడం జరిగిందని అన్నారు. కార్యకర్తకు ఎలాంటి ప్రమాదం జరిగినా రూ.5లక్షలు భీమా కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గతంలో పాలించిన ఎమ్మెల్యేలు వైరా నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమి లేదని సంపత్‌నాయక్ విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జి మెమూరి శంకర్‌గౌడ్, ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జి మిరియాల రామకృష్ణ, సత్తుపల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి నరేష్, డేగల రాము, జిల్లా నాయకులు సోరాజ్ కిరణ్, దుంపటి శ్రీనివాస్, వైరా నియోజకవర్గ జన సైనికులు, వైరా నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ సంపత్‌నాయక్, ఏన్కూరు మండల అధ్యక్షులు బొగ్గారపు శివకృష్ణనాయుడు, వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ కట్ల రామకృష్ణ, జనసేన నాయకులు శ్రీకాంత్, అనిల్‌కుమార్, గుమ్మడి పవన్‌కుమార్, మదిశెట్టి సాగర్, పోరేటి ఉదయ్‌కిరణ్, శెట్టి వినోద్, షేక్ బాసు, హాజీ, షేక్ యాకూబ్‌పాషా, జనసేన కార్యకర్తలు, సైనికులు పాల్గొన్నారు.




## మాదార జేడి ఏవి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**కారేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**
సింగరేణి మండలం మాదారం జేడీ ఏవీ స్కూల్ విద్యార్థులు ఇటీవల జరిగిన స్వామి దయానంద సరస్వతి 200వ జయంతి వేడుకల



సందర్భంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో నిర్వహించిన వివిధ అంశాలలో అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించడంతో పాటు సాహితీ సమ్మేళనం హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి మెడల్స్ సాదించారు. సత్తుపల్లిలో జరిగిన కస్తర్ స్థాయి పోటీలలో 15మంది విద్యార్థులు 3వ స్థానంతో రజిత పతకం గెలుచుకున్నారు. ఎండి రయాన్, 8వ తరగతి హిందీ భాషలో "దోహా గాయన్" అనే అంశంలో సత్తుపల్లిలో జరిగిన క్లస్టర్ స్థాయి పోటీల్లో బంగారు పతకం విజేత రాష్ట్ర స్థాయిలో ప్రవంసా పత్రం సాధించగ ఆర్ దత్తాత్రేయ 10వ తరగతి "ఎడిటోరియల్ రైటింగ్" అంశంలో సత్తుపల్లిలో జరిగిన క్లస్టర్ స్థాయిలో బంగారు పతక విజేత రాష్ట్రస్థాయిలో తృతీయ స్థాయిలో రజత పతకం పొందారు. డి కరిష్మ 6వ తరగతి సత్తుపల్లి క్లస్టర్ స్థాయిలో " ఆశుఉపన్యాసం" శీర్షికలో క్లస్టర్ స్థాయి ప్రథమ స్థానంతో బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థాయిలో రజత పథకం సాధించారు. డీఏవీ స్కూల్ ప్రిన్సిపల్ జె మాదవితో పాటు ఉపాద్యాయునీ, ఉపాధ్యాయులందరూ విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## లింగంపేటలో మేరా మట్టి - మేరా దేశ్

**చందుర్తి, ప్రభాతవార్త.**
దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఆదివారం మట్టిని సేకరించి, స్థానిక రామాలయంలో మట్టికి పూజలు నిర్వహించి, ఈ మట్టిని జిల్లా శాఖకు అందజేశారు. దేశం కోసం అసువులు బాసిన వీరులను తలచుకొని, వారి స్మారకార్థం ఇలా దేశంలోని నలుమూలల నుంచి 7,500 కలశాల్లో మట్టిని అమృత కలశ యాత్ర పేరుతో ఢిల్లీకి తీసుకు రానున్నారు. ఈ యాత్రలో భాగంగానే వివిధ ప్రాంతాల నుంచి రకరకాల మొక్కలను కూడా తీసుకెళ్తారని, మొత్తంగా 7,500 కలశాల మట్టితో, మొక్కలతో జాతీయ యుద్ధ స్మారకం వద్ద అమృత వాటిక నిర్మిస్తారని తెలిపారు.

## స్థలదాతకు కృతజ్ఞతలు తెలిపిన ఉప సర్పంచ్

**కారేపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**



సింగరేణి మండలం గుంపెళ్ళగూడెం ఎస్సీ కాలనీలో గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి స్థలాన్ని దానంగా ఇచ్చిన ఎర్రబెల్లి ముత్తయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచి గుగులోతు రాములు, ఉప సర్పంచ్ ఎర్రబెల్లి దుర్గా శ్రీను అన్నారు. గుంపెల్లగూడెం గ్రామంలో ఆదివారం మాట్లాడుతూ.... నూతన పంచాయితీ ఏర్పాటు అయిన తర్వాత పంచాయితీ కార్యాలయం భవన నిర్మాణానికి ప్రభుత్వం నిదులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణానికి 5గుంటల స్థలాన్ని అందిస్తున్నట్లు దాత ముత్తయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ వీరన్న, ప్రజా గాయకుడు తిప్పరపు నాగేంద్రబాబు, ఆంగోత్ సురేష్, మీయపురం ప్రబాకర్, భూక్యా మంగీలాల్, యర్రబెల్లి సుధాకర్, ఆందే స్వామి, యర్రబెల్లి జగన్, యర్రబెల్లి అనిల్, కత్తుల రెడ్డి, పల్లె సంతోష్, సురేస్, వవన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కారేపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**
మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆదివారం మండలంలో పర్యటించారు. వెంకట్యాతండాలో ఆర్ఐ గుగులోత్ మంగ్యా కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. విశ్వనాధపల్లిలో బీఆర్ఎస్ నాయకులు తాతా వెంకటేశ్వర్లు, మాతృమూర్తి తాతా రాంబాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రాంబాయమ్మ కుంటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ పరామర్శించారు. అనంతరం కుబుంటానికి సానుభూతిని తెలిపారు. మాదరంలో వడ్డె వెంకటేశ్వర్లు తల్లి దుర్గమ్మ మృతి చెందగా ఆ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, రైతుబంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, మాజీ రైతుబంధు మండల కన్వీనర్ హన్మకొండ రమేష్, భాగం నాగేశ్వరరావు, మధు, కోటి , నాయకులు టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భూక్యా చంద్రునాయక్, ఎస్‌కె గౌసుద్దీన్, యువ నాయకుడు బానోత్ రాజేష్‌నాయక్, డొంకెన రవీందర్, గుగులోత్ శివ, దారావత్ వికాస్, బొల్లి అప్పారావు, అజ్మీర, నరేష్, భూక్యా మోహన్‌రావు, బర్మావత్ కోటి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**వైరా,సెప్టెంబర్03,ప్రభాతవార్త:**
వైరాలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ ఆదివారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఫారం6 ద్వారా ఓటు హక్కు కల్పించాలని, మరణించిన, డబుల్ ఓటు తొలగింపుకు ఫారం 7 ఉపయోగించాలని, పేరు తప్పొప్పులను సరిచేయుటకు, ఓటును ఒక చోట నుండి మరో చోటుకు మార్చడానికి ఫారం8ను ఉపయోగించాలని తెలిపారు. ఆయన వెంట వైరా తహశీల్దార్ కెవి.శ్రీనివాసరావు, సెక్టార్ అధికారి వి.బాబురావు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో శ్రావణమాస బోనాల సందడి



**కారేపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**
కారేపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శ్రావణ మాస సందర్భంగా ఆదివారం ముత్యాలమ్మ బోనాల సందడి నెలకొన్నది. మహిళలు బోనాలు ఎత్తుకొని గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. విశ్వనాథపల్లి, పేరుపల్లి గ్రామపంచాయితీ లింగం బంజర రామలింగాలపల్లి గ్రామాలలో ఆ ముత్యాలమ్మ తల్లికి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్చాలమ్మ తల్లికి మహిళలు బోనాలు సమర్పించారు. గ్రామంలో సమృద్ధిగా వర్షాలు పడాలని, గ్రామస్తులంతా ఆయురారోగ్య అష్టశ్వర్యాలతో వర్ధిల్లాలని, పంటలు సమృద్ధిగా పండాలని ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఆటో డ్రైవర్లకు దుస్తులు పంపిణీ



**కారేపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన కారేపల్లి బీఆర్ఎస్ కార్యాలయం నందు ఆదివారం ఖమ్మం జిల్లా ఎంపీ లోకసభ పక్షనేత నామా నాగేశ్వరరావు నామా ముత్తయ్య ట్రస్ట్ ద్వారా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ దారవత్ మంగిలాల్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు బత్తుల శ్రీనివాస్, బానోత్ రూప్లా, సర్పంచ్‌లు మాలోత్ కిషోర్, బానోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోవయ్య, మండల మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్‌నాయక్, మైనార్టీ నాయకులు షేక్ షంశుద్దిన్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.




## సాంస్కృతిక,సాహిత్య పోటీల్లో ప్రతిభ

# కనబరిచిన " డీఏవి " విద్యార్ధుల ప్రతిభ



**సత్తుపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**
రాష్ట్ర రాజాధాని హైదరాబాదు సఫిల్‌గూడ డీఏవీ సౌత్ జోన్ సీడీ రీజనల్ ఆఫీసర్ విఎన్ఎన్‌కె శేషాద్రి ఆధ్వర్యంలో న్విహించ బడిన సాంస్కృతిక, సాహిత్య పోటీలలో జోనల్ విభాగంలో మొత్తం 12 డీఏవీ స్కూల్స్ పాల్గొనగా, సత్తుపల్లి మండలం, బి. గంగారంలోని సాయి స్ఫూర్తి డీఏవి స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనలు కనబరిచి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారు. ఈ పోటీలలో కాంస్య, రజిత పధకాలు సాధించిననటువంటి విద్యార్థుల వివరాలను ప్రిన్సిపల్ పాఠశాల ప్రిన్సిపల్ టి. శేష సాయి శ్రీ ఆదివారం పత్రికలకు విడుదల చేశారు. జూనియర్ విభాగంలో తెలుగు ఏకప్రాతభినయంలో సీహెచ్. కామేశ్వరి కాంస్య పతకాన్ని, సీనియర్ విభాగం తెలుగు ఏకపాత్రాభినయంలో జి. స్ఫూర్తి రెడ్డి రజిత పతకాన్ని, ఇంగ్లీష్ జూనియర్స్ విభాగంలో ఎల్. తనిష్క కాంస్య పతకాన్ని కైవశం చేసుకున్నారని ప్రిన్సిపల్ అన్నారు. స్వామి దయానంద సరస్వతి ద్వి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులలో భారతీయ సస్కృతి, భాషా అవగాహన, కళలలో నైపుణ్యాలను పరిరక్షించడానికి ఈ పోటీలను నిర్వహించారని ఆమె అన్నారు. డీఏవీ విద్యాసంస్థలు చదువుతో పాటు విద్యార్థుల ఆల్ రౌండ్ డవలప్‌మెంట్‌కు కృషి చేస్తాయని ప్రిన్సిపల్ శేషసాయిశ్రీ అన్నారు. విజేతలకు హెట్రో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి చైర్మన్, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థ సారథిరెడ్డి, డీఏవి తెలంగాణ జోన్ సి అండ్ డి. రీజనల్ ఆఫీసర్ విఎన్ఎన్‌కె శేషాద్రి, సాయి స్ఫూర్తి డీఏవీ స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టు బండి అన్విద, సాయి స్ఫూర్తి కళాశాల డైరెక్టర్ డా. చెన్నుపాటి విజయ్ కుమార్, విజేతలకు అభినందనలు తెలిపారు.

## పొంగులేటి మామ దశ దిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నేతలు





**సత్తుపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం,పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి మండలం, ప్రగడవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కో - కన్వీనర్, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మామ కనమతరెడ్డి మాధవరెడ్డి దశ దిన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ ఆయన సతీమణి రత్న కుమారి, ఖమ్మంజిల్లా మాజీ డిసీసీబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి గణేష్, కౌన్సిలర్‌లు మందపాటి పద్మావతి జ్యోతి రవీంధర్‌రెడ్డి, గ్రాండ్ మౌలాలి,దూదిపాల రాంబాబు, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు,, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, గాదిరెడ్డి రాంబాబురెడ్డి, టెక్స్‌మో కృష్ణారెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, ప్రముఖులు తదితరులు హాజరై మాధవరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన కుటుంబీకులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికి ఇవ్వాలి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు, చేతివృత్తిదారులకు రూ.1లక్ష, బీసీ బంధు గృహలోక్ష్మి పథకాలను షరతులు లేకుండా అర్హులైన పేదలందరికి ఇవ్వాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన నిర్వహించారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సీపీయం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందడం లేదని, రాజకీయ నాయకుల జోక్యంతో పైరవీ కార్లకు, అన్ని విధాల ఆర్థికంగా ఉన్న, వారి అనుచరులే అవి కాజేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను నీరుగారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం ప్రవేశపెట్టామని చెపుతున్న ప్రభుత్వం, పేదలకు అందించడంలో విఫలమైందని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో రాజకీయ జోక్యం నివారించి రాజకీయాలకు అతీతంగా సంబంధిత అధికారులతో, గ్రామాలలోని పేదలకు గుర్తించి గ్రామప్రజల సమక్షంలో గ్రామ సభలలో ఎంపిక చేసి, ఎలాంటి షరతులు లేకుండా వారికి ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అందించాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేదలు గ్రామాలలో అనేక మంది ప్రభుత్వం ప్రకటించిన, గృహలక్ష్మి పథకం కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారందరికి ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణరెడ్డి, ఎం.బీరయ్య, ఎం.మల్లయ్య, గవ్వల ఐలయ్య, కందారపు సోమయ్య, రంగ శ్రీను, పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై సమీక్ష

**మోటకొండూర్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని సబ్ రిజిష్టర్ తహసిల్దార్ కార్యాలయంలో సబ్ రిజిష్టర్ శాంతిలాల్ బూత్ లెవెల్‌లో మండలంలోని రాజకీయ పార్టీల నాయకులతో అధికారులతో ఓటర్ల జాబితాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శాంతిలాల్ మాట్లాడుతూ .. కొత్త ఓటర్లను చేర్చేటప్పుడు ఓటర్ల పేర్లు తీసేటప్పుడు తగిన ఆధారాలతో తొలగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సునీల్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి,సుబ్రహ్మణ్యం, మల్లేష్, బీఎల్‌వోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లు పరిశీలించిన ఆర్డీవో



**సత్తుపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**
రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సత్తుపల్లి పట్టణంలోని స్పెషల్ క్యాంపనింగ్ డే లో భాగంగా ఆదివారం కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఓటర్ల జాబితా సంక్షిప్త పున: రీక్షణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, ఎంపీపీఎస్ ఉర్దూ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎలక్షన్ పోలింగ్ స్టేషన్‌లను ఆర్డీవో అశోక్ చక్రవర్తి పరిశీలించి అక్కడున్న పీఎల్‌వోలకు ఓటర్ల నమోదు, జాబితాలపై ఆర్డీవో అశోక్ చక్రవర్తి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహసీల్దార్ యోగేశ్వరరావు, ఆర్ఐ నరేష్, బీఎల్‌వోలు, స్కూల్ హెడ్ మాస్టర్‌లున్నారు.

## ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలి

**మోటకొండూర్, ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని సబ్ రిజిష్టర్ తహసిల్దార్ శాంతిలాల్ అన్నారు. మండల పరిధిలోని నాంచారిపేట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా వారు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. తహసిల్దార్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం కలిగి ఉండాలని, కుల వివక్ష, అంటరానితనం అనేది ఉండకూడదని అందరూ సమానంగా సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైళ్ళ వినోద సుధాకర్‌రెడ్డి, ఆర్.ఐ సునీల్‌కుమార్, ఉపసర్పంచ్, వార్డుమెంబర్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయిలూరి వెంకట కోటారెడ్డికి ఉత్తమ రైతు పురస్కారం



**తల్లాడ, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త**
మండల పరధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన రైతు అయిలూరి వెంకట కోటారెడ్డికి ఉత్తమ రైతు పురస్కారం లభించింది. నూతన సాగు పద్దతులైన వరి సాగులో, డ్రమ్ సీడర్, వరిలో నేరుగా వెదజల్లే పద్దతులతో పాటు సమగ్ర నీటి వాడకం, వ్యవసాయ విధానాలను పాటిస్తూ మంచి నికరాదాయం పొందుతూ వెంకట కోటారెడ్డి తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నందుకు గాను హైద్రాబాద్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్శిటీ తొమ్మిదవ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నల్సార్ లా యూనివర్శిటీ వైస్ ఛాన్సెలర్ డాక్టర్ కృష్ణదేవరావు, అగ్రికల్చర్ వర్సిటి రిజిస్ట్రార్ డాక్టర్ యం. వెంకట రమణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్బంగా తనకు సహకరించిన వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలకు, రైతు సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షాలు కురవాలని మొక్కులు చెల్లించుకున్న పూజలు



**తల్లాడ, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త**
గత కొన్ని నెలలుగా వర్షాలు కురవక గ్రామ రైతలు అనేక అవస్థలు పడుతున్నారని సకాలంలో వర్షాలు కురవాలని కోరుతూ ఆదివారం బిల్లుపాడు గ్రామంలో వరుణ యాగం చేశారు. స్థానిక బొడ్రాయి కేంద్రంలో రాయల వెంకటేశ్వరరావు, వారి ధర్మపత్ని ముత్యాలమ్మ సన్నిధిలో జలాభిషేకం, 108 కర్శలు, పాలతో పలు రకాల దినుసులు, కొబ్బరి కాయలు, పూలు, పసుపు కుంకుమలు సమర్పించి గ్రామ దేవతలకు వరుణ యాగం చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు రాయల రామా కృష్ణ వేణి, దీవెల సుబ్బారావు, పాకలపాటి శ్రీను, నల్లమోతు వెంకన్న, పంగిళ్ళ కోటయ్య, అక్బర్ షరీఫ్, శ్రావణి, పద్మ, పూజారి భాస్కరాచారి, నాగేశ్వ రరావు, బత్తుల శ్రీను, రాంబాబు, గ్రామ మహిళా భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొని వానలు కురవాలని మొక్కులు చెల్లించుకున్నారు.

## కాంగ్రెస్ నాయకులను కలుసుకున్న డాక్టర్ మట్టా



**కల్లూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదివారం కల్లూరు మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండల పరిధిలోని లింగాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు నివాసం కాంగ్రెస్ నాయకులను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, మంగపతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు కేంద్రాలు తనిఖీ

## జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

*ముదిగొండ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

ఓటర్లకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. కలెక్టర్ ముదిగొండ మండలంలో ముదిగొండ, మేడేపల్లి, యడవల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్ని ఫారాలు స్వీకరించింది అడిగితెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎన్ని డూప్లికెట్ ఓటర్లు ఉన్నది..? ఓటుకు ఫోన్ నెంబర్ ట్యాగ్ చేసింది..? పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నది...? ఎంత మంది 18-19సంవత్సరముల వయస్సు కలిగిన ఓటర్లు ఉన్నది...? ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది...? కలిగిన ఓటర్లు ఉన్నది...? ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది...? అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పరిధిలో ఉంటున్న విఐపి, వీవీఐపీలు ఓటర్ల జాబితాలో ఉన్నది...? లేనిది...? చూడాలన్నారు. సెక్టార్ అధికారులు తమ తమ పరిధిలోని పోలింగ్





కేంద్రాల సందర్శన చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించే శానిటేషన్ వాహనాల ద్వారా స్పెషల్ క్యాంపెయిడ్ డే గురించి ప్రజలకు తెలియజేసేలా వాయిస్ సందేశాన్ని ప్రచారం చేయాలన్నారు. స్పెషల్ క్యాంపెయిన్ డేలు నిర్వహించే చోట బ్యానర్లను ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాలో ఫోటో, ఇతర మార్పులు ఉన్నట్లయితే వాటిని ఫామ్-8 ద్వారా ఓటర్లతో నమోదు చేయించేలా బీఎల్‌వోలు చర్యలు చేపట్టాలని తెలిపారు. బీఎల్‌వో రిజిస్టర్, ఓటర్ల నమోదు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. వీఆర్ఏలు బీఎల్‌వోలుగా ఉండి ఇతర శాఖల్లో సర్దుబాటు అవగా, అట్టి వారి నుండి బీఎల్‌వో రిజిస్టర్లు, ఫారాలు కొత్త బీఎల్‌వోలకు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. కొత్త బీఎల్‌వోలకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18సంవత్సరాలు నిండిపోయిన వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్ట్రోరల్ హార్ట్ కాపీ, అన్ని రకాల ఫారాలతో అందుబాటులో ఉంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మేడిపల్లి, యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మన ఊరు - మన బడి పనులను పరిశీలించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ముదిగొండ తహాశీల్దార్‌లు రామారావు, నాయబ్ తహాశీల్దార్ కరుణాకర్, బీఎల్‌వోలు, అధికారులు తదితరులు ఎ ా ల ొ ్గ స ా ్న ం ు ు




## ఎమ్మెల్యే కందాళ పరామర్శలు



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*

నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, సుజాత దంపతుల కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలు ఆదివారం నేలకొండపల్లి లోని శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు జరిగింది. ఈ వివాహ రిసెప్షన్ వేడుకలకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి హజరై నూతన వధూవరులు నరేంద్రకుమార్, పుష్పాను ఆశీర్వదించారు. అనంతరం, ఇటీవల సతీవియోగంకు గురైన నేలకొండపల్లి మండల కాంగ్రేస్ మాజీ అధ్యక్షుడు కొత్త జనార్ధనరావును ఆయన పరామర్శించారు. మృతురాలు కొత్త సుశీల చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపలి ్ల, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబందు కన్వీనర్ శాఖమూరి సతీష్, అనాసాగరం గ్రామ సర్పంచ్ పాపినేని కరుణశ్రీ, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, గారపాటి నర్సింహరావు, కుండా శ్రీనివాసరావు, పాపినేని వెంకటనారాయణ, కైలాసపు వెంకటేశ్వర్లు, కొండా కనకప్రసాదు, కాటూరి ప్రసాదు, సామాల కోటేశ్వరరావు, పగిడికత్తుల రాంబాబు, తన్నీరు రవి, నల్లాని మల్లిఖార్జునరావు, సూరేపల్లి వేణునాధం, దాసరి ఉదయ్, బాబూరావు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ దేవాలయంలో గీతా పారాయణం...

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల గీత ప్రచార సమితిచే మండల కేంద్రంలో శివభక్త మార్కండేయ దేవాలయంలో గీతా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా ప్రచార సమితి అధ్యక్షులు కోడం నారాయణ మాట్లాడుతూ భగవద్గీత విశ్వవ్యాప్తమైనదని, ఏ ఒక్క కులానికి, మతానికి చెందినది కాదని అన్నారు. భగవద్గీతను పారాయణం చేయడం వలన మానవులు పునీతులు అవుతారని అన్నారు. అతి పవిత్రమైన, పురాతన మైన గ్రంధమని రోజుకు ఒక్క శ్లోకమైనా పఠించి, అందులోని నీతిన గ్రహించాలని అన్నారు. జీవితాన్ని ఆదర్శ ప్రాయంగా మార్చుకోవాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ దైవ కార్యక్రమంలో రామాలయ మిత్ర కమిటీ అధ్యక్షులు బండి తిరుపతి, పద్మశాలీ సంఘం అధ్యక్షులు రాపెల్లి ఆనందం, ఎంపిపి పడిగెల మానస రాజు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజబీంకార్ రాజన్న, మచ్చ శ్రీనివాస్, సామల రమేష్, గనగోని శ్రీనివాస్, మోర రవీందర్, తెంబరవేని రాము, శ్యాం, శ్రీనివాస్, దోర్నాల జయరాంరెడ్డి, గీతా ప్రచార సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పుస్తె, మట్టెల అందజేత

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం కార్పొరేషన్ 2వ డివిజన్‌కు చెందిన బాణాల నాగమణి తిరుపతి చారి దంపతుల కుమార్తె లత వివాహానికి ఎమ్మెల్యే చందర్ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక ఇందిరమ్మ కాలనీలోని యువతీ కుటుంబ సభ్యులకు వారి నివాసానికి వెళ్లి పుస్తె, మట్టెలను స్థానిక కార్పొరేటర్ ఎన్‌వి.రమణా రెడ్డి, విజయమ్మ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎడెల్లి శ్యాం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు యూత్ నాయకులు జూల అవినాష్ తదితరులున్నారు.

## కామేపల్లిలో వైభవంగా బోనాల వేడుకలు



*కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లిలో శ్రీరామనవమి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కామేపల్లి, రామకృష్ణాపురం వాసులు ముత్యాలమ్మకు ఆదివారం బోనాలను సమర్పించారు.శ్రావణమాసంను పురస్కరించుకుని బోనాల వేడుకలను సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలను తలపై ఎత్తుకుని గ్రామపురవీధుల్లో మేళ్లాతాళ్లాలు,డప్పు వాయిద్యాలతో ప్రదర్శన నిర్వహించారు.ముత్యాలమ్మ తల్లికి,గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు కూడా చెల్లించుకున్నారు.వైభవంగా కోలాహలంగా జరిగిన ఈ వేడుకలలో కన్నమాల వెంకటేశ్వర్లు, కామ వెంకటేశ్వర్లు, కన్నమాల వెంకన్న, కన్నమాల రాంబాబు, మంద మధు, మేదర శ్రీనివాస్, ఏనూటి రామనర్సయ్య, ముప్పాల రాము, మేదర బిక్షం, మేదర నాగేశ్వరరావు, మేదర సరిత, కన్నమాల విజయ, ఏనూటి సౌజన్య, ముప్పాల ఉమా, మేదర అరుణ, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హరిప్రియ మండల పర్యటనను విజయవంతం చేయండి

*కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల పరిధిలోని ఊట్కూరు, కామేపల్లి, ఆర్కెపురం, కెప్టెన్ బంజర, మద్దులపల్లి, లాల్యతండా, జగన్నాథతండా, బాసిత్‌నగర్, సాతానిగూడెం, ముచ్చర్ల, జాస్తిపల్లి గ్రామాల్లో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సోమవారం ఉదయం 8గంటల నుండి పర్యటిస్తారని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గండమాల చందర్‌రావు ఆదివారం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు,సొసైటీ చైర్మన్‌లు, రైతుబంధు సమన్వయ సమితి సభ్యులు, వార్డు మెంబర్లు, గ్రామ శాఖల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

*వేములవాడ ప్రభాతవార్త:*

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో బారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి.

## కాంగ్రెస్‌లో చేరికలు...



*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన ముదిరాజ్‌లు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కాంగ్రెస్‌కు ఓటువేయాలన్నారు. బీసీ బహుజన బిడ్డనైనా నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్, బిజెపి చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి కాంగ్రెస్‌కు ఓటువేసి ప్రజలను చైతన్యపరిచి ముంపు గ్రామాలకు న్యాయం జరిగే విధంగా ఎన్ని ఉద్యమాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకుండా ఇప్పటికి సమస్యలు తీర్చలేక ఇబ ్బందులు పెడుతున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటి కింద ఐదు లక్షలు మరియు ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, బిసి సెల్ మండల అధ్యక్షులు బోనాల రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు ఇర్నాల గణేష్, ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు కుర్మ రవి, వంగాల శరత్, వంగ పర్శరాములు, కత్తి కనకయ్య, ఎర్రం ఆగయ్య, బొమ్మల ఎల్లయ్య, ఎంబేరి దేవరాజ్, బొమ్మ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యాదవ సంఘం కార్యాలయం ప్రారంభం

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

సిరిసిల్ల పట్టణంలోని బైపాస్ రోడ్డులో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా యాదవ సంఘం కార్యాలయాన్ని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ఉండి, సమస్యల పరిష్కారానికి కుల బాంధవులు జిల్లా కార్యాలయాన్ని వేదిక చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో యాదవులు సత్తా చాటాలని పేర్కొన్నారు. జిల్లా కార్యాలయ నిర్మాణానికి మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా త్వరలో భూమిపూజ కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. జిల్లా కార్యాలయానికి స్థలాన్ని, నిధులను కేటాయించిన మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతగా త్వరలో కృతజ్ఞత సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇట్టి సభను యాదవులు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యాదవ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేందుకు ప్రత్యేక క్యాంపులు

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతీ ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేందుకు ఈ నెల 2,3 తేదీల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు సవరణ క్యాంపుల్లో 7916 నూతన ఓటర్లు, 1359 తొలగింపునకు, 3426 మార్పులు, చేర్పులకు ధరఖాస్తులు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. వచ్చేనెల ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు



నిండే వారు నూతన ఓటరుగా నమోదు కావడం, మరణించిన ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం, పోలింగ్ కేంద్రం లేదా ఇల్లు మారిన ఓటరు చిరునామా మార్పు కోసం ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించినట్లు చెప్పారు. ఈ ప్రత్యేక క్యాంపులకు మంచి స్పందన వచ్చిందని, పెద్ద ఎత్తున ఓటర్లు నమోదు జరిగినట్లు చెప్పారు. ఎంతో ప్రాధాన్యత ఉన్న ఓటు హక్కుకు కల్పనలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక క్యాంపుల్లో భాగస్వాములైన ప్రతీ ఒక్కరినీ కలెక్టర్ అభినందించారు.



## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చురల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాల విస్తృత ప్రచారం

**సారపాక, ప్రభాతవార్త:**

పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఇంటింటికి తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం ఆదివారం సారపాక పాత పంచాయతీ ఆఫీస్ ఏరియాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రలను అందజేస్తూ, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మి చైతన్య రెడ్డి, మండల ఎస్సీ సేల్ అధ్యక్షులు వలదాసు సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో జాకీలతో ఇంటినే పైకెత్తించారు





**రూ.2లక్షలతో నాలుగు అడుగుల దూరం పక్కకు జరిపించారు... ముమ్మరంగా సాగుతున్న మూడు అడుగులు ఎత్తు పైకి ఎత్తే పనులు**

**కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో జాకీలతో ఇంటినే పై కెత్తించారు. రూ. 2లక్షలతో నాలుగు అడుగుల దూరం పక్కకు జరిపించారు. గత ఇరవై రోజులుగా మూడు అడుగులు ఎత్తు పైకి ఎత్తే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అందుకు సంబంధించిన వివరాలు ఆ ఇంటి యజమాని కథనం మేరకు ఇలా ఉన్నాయి. ముచ్చర్లకు చెందిన కర్నాటి బజేను మూడు దశాబ్దాల క్రితం గ్రామంలో పక్కా ఇల్లు నిర్మించుకున్నారు. తర్వాత వారి ఆ వీధిలో రోడ్డు నిర్మాణం జరిగింది. ఈ క్రమంలో బజేను ఇల్లు కాస్త లోతట్టు అయింది. దీంతో వర్షాకాలంలో ఇంట్లోకి వరద నీరు వచ్చి చేరుతున్నది. మరల కొత్త ఇల్లు నిర్మించుకుండానే ఏలాగైనా సమస్యను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని నిర్ణయించుకున్నాడు. వినూత్న విధానానికి నడుం బిగించారు. ఏపీలోని రాజమండ్రికి చెందిన కాంట్రాక్టర్‌ను ఆశ్రయించాడు. ఆ కాంట్రాక్టర్ నెలరోజుల క్రితం గ్రామానికి వచ్చి ఇంటిని హైడ్రాలిక్ జాకీలతో మూడు ఆడుగులు పైకి జరుపుతానని భరోసా ఇచ్చాడు. అందుకు కాంట్రాక్టర్ రూ. 2లక్షలు అడిగడంతో అందుకు బజేను అంగీకరించాడు. దీంతో మరుసటి రోజు నుంచే కాంట్రాక్టర్ అట్టి పనులను ప్రారంభించి పూర్తి చేశాడు. నిపుణులు, కూలీలతో ఇంటిని 200జాకీలతో మూడు అడుగులు పైకి, వాస్తు ప్రకారం ఇంటిని 4అడుగులు పక్కకి జరిపించారు. మిగిలిన పనులు మరికొద్ది రోజుల్లో పూర్తి అవుతాయని అన్నారు. ఇక ఇంటికి వరద ముప్పు తీరినట్లేనని ఇంటి యజమాని బజెను ఆదివారం తెలిపారు. కాగా జాకీలతో ఇంటిని పైకెత్తడంతో అట్టి ఇంటిని గ్రామస్తులతోపాటు సమీప గ్రామాల వాసులు కూడా వచ్చి చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఇంటి యజమాని వినూత్న ఆలోచన అందర్నీ ఔరా అనిపించింది.

## పర్ణశాలను సందర్శించిన ఐటీడీఏ పీఓ ప్రతిక్ జైన్

**దుమ్ముగూడెం హైడల్ ప్రాజెక్టును సందర్శించిన పీఓ**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



భద్రాచలం ఐటీడీఏ పీఓ ప్రతిక్ జైన్ కుటుంబ సభ్యులతో కలిసి దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను సందర్శించి, శ్రీ సీతారామచంద్రస్వామివారిని ఆదివారం దర్శించుకున్నారు. పీఓ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ప్రక్కనే ఉన్న కంచవాటి కుఠీరాన్ని తీలకించారు. ఈ సందర్భంగా పర్ణశాల విశిష్టతను ఆలయ అధికారులు పీఓకు వివరించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి దుమ్ముగూడెం గోదావరి నదిపై ఉన్న మిని హైడల్ విద్యుత్ ప్రాజెక్టును తీలకిరంచారు. ప్రాజెక్టు పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఆర్ఐ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రాధాన్యతను యువతకు తెలియజేయాలి

**బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్ళాలి**

**ఓటర్ పెండింగ్ ధరఖాస్తులు పూర్తి చేయాలి**

**అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్ వీపీ గౌతమ్**

**ఖమ్మం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**





ఓటు ప్రాధాన్యతలను యువతకు తెలియజేస్తూ 18సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు అయ్యేలా బీఎల్‌వోలు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. ఓటర్లకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి , మద్దులపల్లి, ముదిగొండ మండలం ముదిగొండ, మేడేపల్లి, యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్ని ఫారాలు స్వీకరించింది.... ? అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎన్ని డూప్లికెట్ ఓటర్లు ఉన్నది..? ఓటుకు ఫోన్ నెంబర్ ట్యాగ్ చేసింది..? పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నది...? ఎంత మంది 18-19సంత్సరముల వయస్సు కలిగిన ఓటర్లు ఉన్నది...? ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది...? కలిగిన ఓటర్లు ఉన్నది...? ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది...? అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పరిధిలో ఉంటున్న విఐపి, వీవీఐపీలు ఓటర్ల జాబితాలో ఉన్నది...? లేనిది...? చూడాలన్నారు. సెక్టార్ అధికారులు తమ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించే శానిటేషన్ వాహనాల ద్వారా స్పెషల్ క్యాంపెయిడ్ డే గురించి ప్రజలకు తెలియజేసేలా వాయిస్ సందేశాన్ని ప్రచారం చేయాలన్నారు. స్పెషల్ క్యాంపెయిన్ డేలు నిర్వహించే చోట బ్యానర్లను ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాలో ఫోటో, ఇతర మార్పులు ఉన్నట్లయితే వాటిని ఫామ్-8 ద్వారా ఓటర్లతో నమోదు చేయించేలా బీఎల్‌వోలు చర్యలు చేపట్టాలని తెలిపారు. బీఎల్‌వో రిజిస్టర్, ఓటర్ల నమోదు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. వీఆర్ఏలు బీఎల్‌వోలుగా ఉండి ఇతర శాఖల్లో సర్దుబాటు అవగా, అట్టి వారి నుండి బీఎల్‌వో రిజిస్టర్లు, ఫారాలు కొత్త బీఎల్‌వోలకు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. కొత్త బీఎల్‌వోలకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18సంవత్సరాలు నిండిపోయిన వారందరూ ఓటరు జాబ్కితాలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్ట్రోరల్ హార్ట్ కాపీ, అన్ని రకాల ఫారాలతో అందుబాటులో ఉంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటన సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లిలో వెంచర్ లే అవుట్, గ్రీన్‌బెల్ట్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముదిగొండ మండలం యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి పనులను పరిశీలించి ఈ నెల 30లోపు పనులన్నీ పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం రూరల్, ముదిగొండ తహసీల్దార్లు రామకృష్ణ, రామారావు, ఖమ్మం రూరల్ సెక్టార్ అధికార రాజారావు, బీఎల్‌వోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.